# క్రైమ్ మిర్రర్ ®

THE

Voice of Anti Corruption

15 ANNIVERSARY

హైదరాబాద్

30-5-2025

వెల: రూ.5/-

పేజీలు: 10+10

సంపుటి:16

సంచిక: 57

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


# ఉత్తమ నటుడు అల్లు అర్జున్!

ఉత్తమ చిత్రం 'కల్కి'..

ఉత్తమ నటి నివేధా థామస్ !

గద్దర్ ఫిల్మ్ అవార్డుల ప్రకటన



క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో

తెలంగాణ ప్రభుత్వం గద్దర్ ఫిల్మ్ అవార్డులను ప్రకటించింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాతా తొలిసారిగా.. 14 ఏళ్ల తర్వాత తెలంగాణలో సినిమా అవార్డ్స్ ను గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డ్స్ పేరుతో ప్రకటించారు.



ప్రముఖ నటి జయసుధ నేతృత్వంలో ఏర్పాటైన సినీ అవార్డుల జ్యూరీ కమిటీ, తెలంగాణ ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు ఆధ్వర్యంలో అవార్డుల ఎంపిక వివరాలను రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కు అందచేశారు.

- మిగతా 2వ పేజీలో



## అమెరికాలో జోగినిపల్లి సంతోష్ రావుకు 1000 ఎకరాలు..?



కేసీఆర్ వెనుక ఉండి భారీగా అక్రమాస్తులు.

వందల కోట్ల డైమండ్లు.

ఒకప్పుడు చెప్పులు కూడా గతి లేని సంతోష్ రావు.

కేటీఆర్, హరీష్ రావు, కవిత ఆస్తుల కంటే ఆయన ఆస్తులే ఎక్కువ.

రమ్యా రావు సంచలన ఆరోపణలు.

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో : బీఆర్ఎస్ మాజీ ఎంపీ జోగినిపల్లి సంతోష్ రావుపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్న కూతురు కల్వకుంట్ల రమ్యా రావు మరోసారి సంచలన ఆరోపణలు చేశారు. 10 ఏళ్ల కేసీఆర్ దొర పాలనలో వేల కోట్ల రూపాయలు దోచేసిన సంతోష్ రావు అమెరికాలో జెఎస్ రాంచ్ పేరిట 1000 ఎకరాల భూములకు యజమానిగా మారాడని ఆరోపించారు. గూగుల్ లో సెర్చ్ చేస్తే దాని వివరాలు కూడా తెలుసుకోవచ్చన్నారు. ఓ యూట్యూబ్ చానల్ ఇంటర్వ్యూలో రమ్యారావు సంతోష్ రావు అక్రమాస్తులపై కీలక వ్యాఖ్యలు చేశారు.

మిగతా 3లో

## స్వరం పెంచిన ఫైర్ బ్రాండ్...





పార్టీ నాయకత్వంపై కవిత విమర్శనాస్త్రాలు.

- పార్టీని బీజేపీలో విలీనం చేయాలని చూస్తున్నారు.
- సొంత బిడ్డపై పెయిడ్ అర్టిస్టులతో దుష్ప్రచారం చేయిస్తున్నారు.
- కోవర్టులు..లేఖ లీక్ వీరులు ఎవరో చెప్పాలని డిమాండ్.
- పరోక్షంగా కేటీఆర్ పై దాడి.
- బీజేపీలో బీఆర్ఎస్ విలీనానికి అడ్డుగా ఉన్నాననే దూరం పెడుతున్నారు.
- తెలంగాణ సోయి కరువైందని వ్యాఖ్యలు.

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మరోసారి పార్టీ నాయకత్వంపై తీవ్ర విమర్శలతో విరుచుకు పడ్డారు. నాకు ఏకైక నాయకుడు కేసీఆర్ మాత్రమే అంటూనే..పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉన్న అన్న కేటీఆర్ పై విమర్శల దాడి చేశారు. మీడియా చిట్ చాట్ లో ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను కేసీఆర్ కు అంతర్గతంగా రాసిన లేఖను లీక్ చేసిందెవరో చెప్పాలని డిమాండ్ చేశారు. లేఖ లీక్ వ్యవహారంలో బీజేపీ కోవర్టులు బీఆర్ఎస్ లో ఎవరని ప్రశ్నించారు.

పార్టీ అంతర్గత సమస్యలను ఇంటర్నల్ ఫోరంలోనే మాట్లాడుకోవాలన్న కేటీఆర్ వ్యాఖ్యలను కవిత ఎద్దేవా చేశారు. ఫోరం లోపల ఏముందని.. అందుకే బయట మాట్లాడుతున్నానని కవిత తెగేసి చెప్పారు. తన లేఖను లీక్ చేసిందెవరో చెప్పాలంటే..గ్రీకు వీరుల్లాగా నాపై విమర్శల దాడి చేస్తున్నారని మండిపడ్డారు.

మిగతా 2లో

### కవిత మాటలు క్షమించరానివి

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు.

క్రైమ్ మిర్రర్, హైదరాబాద్: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పార్టీ నాయకత్వాన్ని ప్రశ్నిస్తూ చేసిన వ్యాఖ్యలు

మిగతా 8లో



## ప్రభాకర్ రావుకు పాస్ పోర్టు ఇవ్వండి : సుప్రీం కోర్టు

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో : ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడుగా

మిగతా 8లో



## ప్రజల్లోకి విస్తృతంగా సంక్షేమ కార్యక్రమాలు

రికార్డు స్థాయిలో ధాన్యం దిగుబడి.. సేకరణ

ధాన్యం సేకరణలో భద్రాద్రి, ఖమ్మం రికార్డు

ఎప్పుడూ లేని విధంగా ఇందిరమ్మ ఇళ్లకు ఐదు లక్షలు

అధికారులతో సమీక్షలో డిప్యూటీ సిఎం భట్టి

## రాయలసీమ అడ్డా.. టిడిపి గడ్డ

దేవుని గడపలో మహానాడు సూపర్ సక్సెస్

- వైనాట్ 175 అంటే..ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదు
- తాడేపల్లి ప్యాలెస్‌కే జగన్‌ను పరిమితం చేశారు
- ఇచ్చిన హామీలు అమలు చేస్తూ పోతాం
- త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం
- అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా తయారు చేసిన జగన్
- రెడ్‌బక్ అంటేనే వణికిపోతున్న నేతలు
- కడప బహిరంగ సభలో లోకేశ్ ఘాటు వ్యాఖ్యలు



కడప (క్రైమ్ మిర్రర్): దేవుని కడపలో మహానాడు నిర్వహించడం అదృష్టంగా భావిస్తున్నానని తెదేపా జాతీయ

- మిగతా 9వ పేజీలో

## పాక్‌తో యుద్ధం అర్థంతరంగా ఎందుకు ఆపారు

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఒత్తడికిఎందుకు తలొగ్గారు

యుద్ధం ఆపితు అఖిలపక్షానికి ఎందుకు చెప్పలేదు

గుండెధైర్యం ఉన్నవారే యుద్ధాన్ని గెలిపిస్తారు

ఇందిరాగాంధీ పాక్‌పై అలాగే గెలిచారు

జైహింద్ ర్యాలీలో సిఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు



మేడ్చల్,ఎ (క్రైమ్ మిర్రర్): పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పే విషయంలో కేంద్రానికి సహకరించామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. యుద్ధం అంటే ధైర్యం, వెన్నెముక, యుద్ధతంత్రం ఉండాలని చెప్పుకొచ్చారు. నాలుగు రోజుల యుద్ధం తర్వాత అర్ధాంతరంగా ఎందుకు ఆపేశారని ప్రశ్నించారు.

- మిగతా 2వ పేజీలో

## మావోయిస్టు కీలక నేత హిడ్మా అరెస్ట్!

వాలంటరీ ఫోర్స్‌తో కలిసిన ఆపరేషన్ విజయవంతం - పోలీసులు వెల్లడి




క్రైమ్ మిర్రర్, ఒడిస్సా : దేశవ్యాప్తంగా భద్రతా వ్యవస్థకు తలనొప్పిగా మారిన మావోయిస్టు కీలక నేత హిడ్మా ఎట్టకేలకు పోలీసులకు పట్టుబడ్డాడు. ఒడిశాలో జరిగిన గోప్యమైన ఆపరేషన్‌లో వాలంటరీ ఫోర్స్ సాయంతో హిడ్మాను అరెస్ట్ చేసినట్టు పోలీసులు అధికారికంగా ప్రకటించారు.

- మిగతా 2వ పేజీలో

# కవిత మాటలు క్షమించరానివి

(మొదటి పేజీ తరువాయి)



పార్టీకి నష్టం తెచ్చేవిగా ఉన్నాయని..ఆమె మాటలు క్షమించరానివని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు ఆక్షేపించారు. కవితకు అంత ఆవేశం ఎందుకు? కొంచెమైనా ఓపిక ఉండాలన్నారు. లేఖ లీక్ అంశంపై కేసీఆర్ మాట్లాడతారు కదా? అంత తొందర ఎందుకు? అని ప్రశ్నించారు. ఓ వైపు కాళేశ్వరం ప్రాజెక్టు నోటీసుల పై ఎలా సమాధానం ఇవ్వాలన్న దానిపై..ప్రతిపక్షాల ఆరోపణలను ఎలా తిప్పికొట్టాలన్న అంశంపై కేసీఆర్ బిజీగా ఉన్న సమయంలో నా సంగతేమిటో తేల్చాలంటూ కవిత మారాం చేయడం సరికాదన్నారు. కాళేశ్వరం విచారణ ఎదుర్కొంటున్న సమయంలో కేసీఆర్ కు తగిన సమయం ఇవ్వకుండా లేఖ లీకేజీ..లేఖ లోని అంశాలపై కేసీఆర్ సమాధానం చెప్పాలంటూ కవిత ఒత్తిడికి దిగడం బాగా లేదన్నారు. కేసీఆర్ ఎక్కడికి పోతారని తర్వాతైనా ఆమె వివాదం పరిష్కరించుకోవచ్చని..తొందరపడి విమర్శలకు దిగడం పార్టీకి నష్టం కలిగిస్తుందన్నారు. కేసీఆర్ మీకే కాదు లక్షలాది మంది ప్రజలకు కూడా దేవుడన్నారు. దేవుడి ఆదేశాలు వచ్చే వరకు ఓపిక ఉండకుండా ఆయనపై దండెత్తడం ఎంత వరకు సమంజసమని తక్కెళ్లపల్లి ప్రశ్నించారు.

# స్వరం పెంచిన ఫైర్ బ్రాండ్...







(మొదటి పేజీ తరువాయి)

సొంత బిడ్డపై డబ్బులిచ్చి మరీ దుష్ప్రచారం చేయిస్తున్నారు.. అటువంటి బయటి వాళ్లపై ఎందుకు మాట్లాడటం లేదు? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ సోషల్ మీడియాలో తనను టార్గెట్ చేశారని..దేశం బయట సోషల్ మీడియా సెల్ పెట్టుకుంటాం..తన మీద దాడులు చేస్తాం అంటే ఎలా అని..అ తెలివి ప్రతిపక్ష పార్టీలపై చూపించండని పరోక్షంగా కేటీఆర్ పై విమర్శలు సంధించారు. నాకు వెన్నుపోటు రాజకీయాలు తెలియవని..ముందు ఒకటి వెనుక ఒకటి ఉండదని.. తాను కేసీఆర్ కంటే తిక్కదాన్నని ఘాటు వ్యాఖ్యలు చేశారు. తన జోలికి వస్తే బాగుండదని..అసలే తాను మంచిదాన్ని కూడా కాదన్నారు. కేసీఆర్ ను మేమే నడిపిస్తున్నాం అని కార్టూన్లు వేసుకొని చెప్పుకుంటున్నారని.. కేసీఆర్ ను నడిపించేంత పెద్దవాళ్లా మీరు అని కవిత ఎదురు దాడి చేశారు. గతంలో తాను 25 ఏళ్ల నుంచి తన తండ్రికి లేఖలు రాస్తున్నానని..వందల లేఖలు రాశానని.. ప్రతిసారి లేఖ చూడగానే కేసీఆర్ చదివి చించేస్తారని.. కానీ ఈసారి ఏమైందో ఆ లేఖ బయటకి వచ్చిందన్నారు.

**బీజేపీలో బీఆర్ఎస్ విలీనానికి అడ్డుగా ఉన్నాననే దూరం పెడుతున్నారు...**

బీజేపీలో బీఆర్ఎస్ ను విలీనం చేసేందుకు కుట్ర జరుగుతుందని.. దీనిని తాను వ్యతిరేకిస్తూ ప్రశ్నిస్తున్నందుకే తనను దూరం పెడుతున్నారని కవిత ఆరోపించారు. తాను జైల్లో ఉన్నప్పుడే విలీన ప్రతిపాదన తెస్తే తానప్పుడే వ్యతిరేకించానని..తెలంగాణ సాధించిన పార్టీని మరో పార్టీలో విలీనం చేయాల్సిన అవసరం ఎందుకని వ్యతిరేకించడం జరిగిందన్నారు. మళ్లీ ఇప్పుడు బీజేపీలో బీఆర్ఎస్ విలీనం కోసం 101శాతం ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. తాను ఉంటే అది కుదరదని, తనను కేసీఆర్ కు దూరం చేయాలని చూస్తున్నారని కవిత ఆరోపించారు. నాకు, కేసీఆర్ మధ్య దూరం పెంచే కుట్ర జరుగుతోందని... తనను దూరం చేస్తే ఎవరికి లాభమో అందరికీ తెలుసన్నారు. కావాలనే నన్ను ఎంపీ ఎన్నికల్లో ఓడించారని కవిత ఆరోపించారు. కాంగ్రెస్ తో రాయబారాలు జరిపే అవసరం తనకు లేదని.. తాను కాంగ్రెస్ పార్టీతో 2013 లో మాట్లాడటం జరిగిందని..అప్పటి నుంచి వారితో మాటలు లేవన్నారు. అయినా కాంగ్రెస్ పార్టీ మునిగిపోయే నావ అని..ఆ పార్టీ బాగుంటే, రాహుల్ గాంధీ బాగుంటే దేశంలో బీజేపీ ఇన్నిసార్లు గెలవదని కవిత అభిప్రాయపడ్డారు. నాకు కొత్త పార్టీ ఆలోచన ఎందుకని..ఉన్న పార్టీని కాపాడుకుంటే సరిపోతుంది కదా అని వ్యాఖ్యానించారు.

**తెలంగాణ సోయి కరువైంది...**

వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు వ్యతిరేకంగా తాను పోవడం లేదని.. అయన పోస్ట్ కు ఉండే గౌరవం ఉంటుందని అంటూనే కవిత విమర్శలు చేశారు. పార్టీ ప్రెసిడెంట్ కు నోటీసులు వస్తే లేని హంగామా ఇతరులకు వస్తే ఎందుకని కవిత ప్రశ్నించారు. కేసీఆర్ కు నోటీసులు ఇచ్చినప్పుడు ఊరూరా నిరసనలు చేయాల్సింది కదా.. ఆ పని ఎందుకు చేయలేదని కవిత నిలదీశారు. పార్టీలో కోవర్టులు ఉన్నారని చెప్పినప్పుడు వారిని ఎందుకు పక్కనపెట్టడం లేదని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత తెలంగాణ సోయితో పాలన జరగట్లేదని..కొందరు కేసీఆర్ కింద ఉన్నవాళ్లు సరిగ్గా పనిచేయడం లేదని కవిత ఆరోపించారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ట్వీట్ల కే పరిమితమైతే ఎలా..ప్రభుత్వ వైఫల్యాలపై..ప్రజాసమస్యలపై పార్టీ కార్యక్రమాలు నిర్వహించడం లేదన్నారు. తనకు నీతులు చెప్పే వారికి పార్టీని నడిపించే సత్తా ఉందా లేదా అనేది ఒక సారి ఆలోచించుకోవాలన్నారు. పార్టీని నడిపించే తీరు ఇది కాదన్నారు. వరంగల్ సభ సక్సెస్ అయ్యిందంటే జనం నవ్వుకుంటున్నారని కవిత తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

**పార్టీ చేయాల్సిన పని చేయకే జాగృతి తో చేస్తున్నా...**

జాగృతిని స్వంతగా డబ్బుతో నడిపిస్తున్నానని, వాళ్ళ డబ్బులు తీసుకోలేదని కవిత స్పష్టం చేశారు. పార్టీ కోసం చేయాల్సిన సగం పని తాను జాగృతి ద్వారా చేస్తుంటే నాపై విమర్శలు చేస్తారా అని మండిపడ్డారు. తాను పదవి అడగలేదు, పైసలూ అడగలేదని..తన వద్దకు వచ్చిన మధ్యవర్తులతో తాను అలా అడిగినట్లుగా ప్రచారం చేయిస్తున్నారని ఆరోపించారు. గతంలో జైలుకు వెళ్లిన సందర్భంలో తనపై ఆరోపణలు వచ్చినప్పుడు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తానని కేసీఆర్ కు చెప్పగా..ఆయన వద్దన్నారని కవిత వెల్లడించారు. తాను తెలంగాణ ఉద్యమ సమయంలో కడుపులో బిడ్డను పెట్టుకుని ఊరూరు తిరిగానని..తెలంగాణ తల్లి విగ్రహాన్ని మారిస్తే ఈ బీఆర్ఎస్ ఏం చేసిందని ప్రశ్నించారు. మన పార్టీ నేతల కాలేజీలు కూలగొడుతుంటే ఏం చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ లో తనకు ఒకే ఒక్క నాయకుడు కేసీఆర్ మాత్రమే అని.. తనకు ఇంకెవరు నాయకులు లేరని.. తాను ఎవరి నాయకత్వంలో పనిచేయబోనని.. కేసీఆర్ నాయకత్వంలో పనిచేస్తానని పరోక్షంగా కేటీఆర్ నాయకత్వంపై తన వ్యతిరేత ను ప్రకటించారు. తాజా పరిణామాల పై కేసీఆర్ ను ఎప్పుడు కలిసేది ఇప్పుడే చెప్పలేనని..ఇందుకోసం తాను డెడ్ లైన్ ఏమీ పెట్టలేదని అన్నారు.

# ఉత్తమ నటుడు అల్లు అర్జున్!

(మొదటి పేజీ తరువాయి)



అనంతరం గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డ్స్ జ్యూరీ చైర్ పర్సన్ జయసుధ అవార్డు విజేతలను మీడియా సమావేశంలో ప్రకటించారు.

**ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్..నటిగా నివేధా థామస్...**

ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్ (పుష్ప 2), ఉత్తమ నటిగా నివేధా థామస్ (35 చిన్న కథ కాదు), ఉత్తమ దర్శకుడిగా నాగ్ అశ్విన్ (కల్కి), ఉత్తమ సహాయ నటుడిగా ఎస్ జే. సూర్య (సరిపోదా శనివారం), ఉత్తమ సహాయ నటిగా శరణ్యా ప్రదీప్ (అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్), ఉత్తమ సంగీత దర్శకుడు బీమ్ (రజాకార్), ఉత్తమ గేయ రచయితగా చంద్రబోస్ (రాజు యాదవ్), ఉత్తమ గాయకుడిగా సిధ్ శ్రీరామ్ (ఊరుపేరు బైరవకోన..నిజంనేను చెబుతున్నా), ఉత్తమ గాయనిగా శ్రేయో ఘోషల్ (పుష్ప 2 చూసేకీ అగ్గిరవ్వ) ఎంపికయ్యారు. ఉత్తమ హాస్య నటుడిగా సత్య, వెన్నెల కిషోర్ (మత్తు వదలరా 2), ఉత్తమ బాల నటులు మాస్టర్ అరుణ్ దేవ్ పోతుల, బేబీ హారిక (35చిన్నకథకాదు, మెర్సి కిల్లింగ్), ఉత్తమ కథా రచయితగా శివ పాలడుగు (మ్యూజిక్ షాప్ మూర్తి), ఉత్తమ స్క్రీన్ ప్లే రైటర్ గా వెంకి అట్లూరి (లక్కీ భాస్కర్),

**ఉత్తమ చిత్రంగా కల్కి 2898 ఏడీ..**

ఉత్తమ చిత్రంగా కల్కి 2898 ఏడీ ఎంపికైంది. ద్వితీయ ఉత్తమ చిత్రంగా పొట్టేల్, తృతీయ ఉత్తమ సినిమాగా లక్కీ భాస్కర్ ఎంపికైంది. ఉత్తమ జాతీయ సమగ్రత చిత్రంగా కమిటీ కుర్రోళ్లు, ఉత్తమ బాలల చిత్రంగా 35చిన్నకథ కాదు, ఉత్తమ చరిత్ర ఫ్యూచర్ హెరిటేజ్ చిత్రంగా రజాకార్, ఉత్తమ ప్రజాదరణ చిత్రం ఆయ్..మేము ఫ్రెండ్స్ అండీ ఎంపికయ్యాయి.

ఉత్తమ నూతన దర్శకుడు యధు వంశీ (కమిటీ కుర్రోళ్లు), ఉత్తమ సినిమాటోగ్రాఫర్ విశ్వనాథ్ రెడ్డి (గామి), ఉత్తమ ఎడిటర్ గా నవీన్ నూలీ (లక్కీ భాస్కర్), ఉత్తమ ఆడియోగ్రాఫర్ గా అర్వింద్ మీనన్ (గామి), ఉత్తమ కొరియోగ్రాఫర్ గణేష్ ఆచార్య (దేవర), బెస్టు ఆర్ట్ డైరక్టర్ అనిథిన్ జిహాని చౌదరి (కల్కి 2898), ఉత్తమ యాక్షన్ కొరియోగ్రాఫర్ గా కే.చంద్రశేఖర్ రాథోడ్ (గ్యాంగ్ స్టర్), ఉత్తమ మేకప్ అర్టిస్టుగా నల్ల శ్రీను (రజాకార్), ఉత్తమ కాస్ట్యూమ్ డిజైనర్ గా అర్చనా రావు, అజయ్ కుమార్ (కల్కి 2898 ఏడీ) లు ఎంపికయ్యారు. స్పెషల్ జ్యూరీ అవార్డులలో దుల్కర్ సల్మాన్ (లక్కీ భాస్కర్), అనన్య నాగెళ్ల (పొట్టెల్), సుజిత్, సందీప్ (క), ప్రశాంత్ రెడ్డి, రాజేష్ కల్లెపల్లి (రాజు యాదవ్), జ్యూరీ స్పెషల్ మెన్షన్ అవార్డు ఫరియా అబ్దుల్లా (మత్తు వదలారా 2 సాంగ్), తెలుగు సినిమాలపై ఉత్తమ పుస్తకంగా మన సినిమా ఫస్ట్ రీల్ (రెంటాల జయదేవ్) లను ఎంపిక చేశారు.

# పాక్‌తో యుద్ధం అర్ధంతరంగా ఎందుకు ఆపారు



యుద్ధం చేయాలను కున్నప్పుడు అఖిలపక్షాన్ని పిలిచారని.. యుద్ధం ఆపేసినప్పుడు అఖిలపక్షాన్ని ఎందుకు పిలవలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. గుండెల్లో ధైర్యం ఉన్న నాయకుడే యుద్ధాన్ని గెలిపిస్తారని తెలిపారు. ఉగ్రవాదులను తుదముట్టించేవరకు సైన్యానికి అండగా ఉంటామని తెలిపారు. ఏఐసీసీ పిలుపుమేరకు టీపీసీసీ ఆధ్వర్యంలో మేడ్చల్ నియోజకవర్గంలో గురువారం జై హింద్ యాత్ర నిర్వహించారు. బాచుపల్లి వీఎన్ఆర్ విజ్ఞాన్ జ్యోతి ఇంజనీరింగ్ కాలేజీ నుంచి జైహింద్ యాత్ర కొనసాగింది. జై హింద్ యాత్ర అనంతరం నిజాంపేట కొలన్ గోపాల్‌రెడ్డి కన్వెన్షన్‌లో ఏర్పాటు- చేసిన బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మాట్లాడుతూ.. అమెరికా ఒత్తిడికి తలొగ్గి యుద్ధాన్ని అర్ధంతరంగా ఆపేశారా అని నిలదీశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మీడియా ముందుకు వచ్చి యుద్ధం ఆపానని ప్రకటించారని గుర్తుచేశారు. అమెరికా ఒత్తిడికి తలొగ్గి యుద్ధాన్ని అర్ధాంతరంగా ఆపేశారా అని ప్రశ్నించారు. పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పడానికి సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలని కోరారు. పీవోకేను స్వాధీనం చేసుకోవాలని మోదీతో తాము చెప్పామని అన్నారు. 1971 యుద్ధంలో పాకిస్థాన్‌ను ఓడించామని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. భారత్ వైపు ఎవరు కన్నెత్తి చూసినా కనుగుడ్లు పీకేస్తామని.. చైనాకు ఇందిరాగాంధీ వార్నింగ్ ఇచ్చారు. గతంలో యుద్ధం ఆపాలని ఇందిరాగాంధీని అప్పటి అమెరికా అధ్యక్షుడు బెదిరించారు. ఇందిరాగాంధీ అమెరికా బెదిరింపులకు లొంగలేదు. నాటి ఇందిర యుద్ధతంత్రాన్ని ప్రజలు గుర్తుచేసుకుంటున్నారు. ఇందిరాగాంధీని ప్రధాని మోదీ స్ఫూర్తిగా తీసుకోవాలి. 1967 చైనా, 1971లో పాకిస్థాన్‌ని ఓడించినందుకా కాంగ్రెస్‌ను విమర్శిస్తున్నారు. మోదీకి వీరతిలకం దిద్ది పాకిస్థాన్‌పై యుద్ధం చేయాలని చెబితే.. ఎందుకు వెనుకడుగు వేశారో బీజేపీ నేతలే చెప్పాలి. ట్రంప్ బెదిరించగానే మోదీ ఎందుకు తలొగ్గారు. ఇది దేశ భద్రతకు సంబంధించిన అంశం.. మీ సొంత వ్యవహారం కాదు. భారతీయుల ఆత్మగౌరవాన్ని ట్రంప్ దగ్గర తాకట్టు- పెడతారా. యుద్ధం అంటే ఉపన్యాసాలు చెప్పడం కాదు. దేశ ప్రజలకు ప్రధాని మోదీ సమాధానం చెప్పాలి. భారతదేశ భద్రత విషయంలో అందరం ఏకమవ్వాలని తెలంగాణ ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఉగ్రవాదులకు వ్యతిరేకంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ నిర్ణయాలకు అండగా నిలిచామని ఉద్ఘాటించారు. దేశంపై పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు పేట్రేగిపోతున్నారని ధ్వజమెత్తారు. ఈ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కుట్ర చేసి కొడంగల్‌లో తనను ఓడిస్తే.. 14 రోజుల్లోనే మల్కాజ్‌గిరిలో ఎంపీగా గెలిపించారని ఉద్ఘాటించారు. అనంతరం తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎంపికయ్యానని.. ఇప్పుడు తెలంగాణ సీఎంగా ప్రజల ముందుకువచ్చానని గుర్తుచేసుకున్నారు. మేం నిర్వహించిన ర్యాలీ ఎన్నికలు, ఓట్ల కోసం కాదు..సైనికుల ఆత్మ స్థైర్యం, ఆత్మగౌరవం నిలబెట్టడానికి. కాలం చెల్లిన రూపాయి ప్రధాని మోదీ. దేశానికి రాహుల్‌గాంధీ నాయకత్వం అవసరం. బలూచిస్థాన్‌ను విడగొట్టి మరో దేశంగా చేయమన్నాం. ఇది చేతకాదు కానీ.. కాంగ్రెస్‌ను విమర్శిస్తున్నారు. యుద్ధంలో ఎన్ని రఫేల్ విమానాలు నేలకూలాయో లెక్క చెప్పండి. పాక్‌ను ఓడించాలంటే ఇందిరాగాంధీ మార్గంలో..నడవాలని ప్రధాని మోదీకి సూచించాం' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# మావోయిస్టు కీలక నేత హిడ్మా అరెస్ట్!

హిడ్మా అరెస్ట్‌ను చాలా పక్కాగా నిర్వహించిన ఆపరేషన్‌గా వర్ణిస్తున్నారు. ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, ఒడిశా రాష్ట్రాల్లో అనేక దాడులకు మూలకారణమైన హిడ్మా గుట్టుచప్పుడు కాకుండా ఒడిశాలో చిక్కాడని తెలుస్తోంది. భద్రతా దళాలు సాగించిన ప్రత్యేక ఆపరేషన్‌లో హిడ్మా సమీప సహచరులతోపాటు అదుపులోకి వచ్చాడని సమాచారం. ఆయనపై ఇప్పటికే పలు రాష్ట్రాల్లో వందల కేసులు నమోదయ్యాయి. అరెస్ట్ అయిన హిడ్మాను కఠిన భద్రత నడుమ విచారణకు తరలించినట్టు అధికార వర్గాలు తెలిపాయి. ఈ అరెస్ట్‌తో మావోయిస్టు శ్రేణుల్లో కలకలం రేగినట్టు తెలుస్తోంది. హిడ్మా అనేక మారుమూల అడవుల్లో మావోయిస్టు కార్యకలాపాలకు నాయకత్వం వహిస్తూ, భద్రతా దళాలపై పలు దాడులకు పాల్పడ్డాడు. అతడి అరెస్టుతో మావోయిస్టు కార్యకలాపాలపై కొంతవరకు దెబ్బతగిలే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# అడ్డదారుల్లో బంగ్లా శరణార్థులు

- ఆధార్ కార్డులు సహా సకల సౌకర్యాలు
- నేరాలుచేస్తూ ఇక్కడే ఉండేలా నైజీరియన్లు
- హైదరాబాద్ పోలీస్ కమిషనర్ ఆనంద్ వెల్లడి

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** హైదరాబాదులో నేరాలు చేస్తున్న నైజీరియన్స్‌ను డిపోర్ట్ చేస్తున్నట్లు- హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ తెలిపారు. డిపోర్టు చేసిన తర్వాత కూడా చాలా మంది నకిలీ పాస్‌పోర్ట్ లతో ఇండియాలోకి ప్రవేశిస్తున్నారని, అలాంటి వాళ్లను కూడా అరెస్ట్ చేస్తున్నట్లు- వెల్లడించారు. హైదరాబాద్ లో జోనల్ సైబర్ సెల్స్ ను ప్రారంభించిన కార్యక్రమంలో ప్రసంగించారు. నైజీరియన్లను వాళ్ళ దేశానికి డిపోర్ట్ చేస్తారని భయంతో ఏదో ఒక కేసులో ఇన్వాల్వ్ అవుతున్నారని సంచలన విషయాన్ని తెలిపారు. చివరికి 498 కేసులో అయిన ఉద్దేశపూర్వకంగా కేసు పెట్టించు కుంటున్నారని సీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు. నైజేరియన్స్ పై కేసు నమోదు అయితే చట్టపరంగా డిపోర్ట్ చేయలేమని స్పష్టం చేశారు. వారిపై కేసు ట్రయల్ పూర్తి చేసి క్లోజ్ అయ్యే వరకు డిపోర్టు చేయలేమని వివరించారు. బంగ్లాదేశ్ కి చెందిన పౌరులు కూడా శరణార్థులుగా ఇక్కడికి వస్తున్నారని.. ఈ వ్యవహారాన్ని కేంద్ర హోంశాఖ దృష్టికి తీసుకెళ్లినట్లు- తెలిపారు. అడ్డదారుల్లో ఇక్కడ ఆధార్ పొందుతున్నట్లు- గుర్తించినట్లు- చెప్పారు. ఈ వ్యవహారంలో సాంకేతిక సమస్యలు ఉన్నాయన్నారు. ఉగ్రవాద లింక్స్ ఉన్న సమీర్ కేసును ఎన్ఐఏ దర్యాప్తు చేస్తుందని సీపీ స్పష్టం చేశారు. హైదరాబాద్ లో ఎన్ఐఏ నాలుగు చోట్ల సోదాలు చేసిందని.. ఎన్ఐఏ విచారణ, సోదాలకు హైదరాబాద్ పోలీసుల సహకారం అడిగితే చేస్తామని వెల్లడించారు. హైదరాబాద్ లో సమీర్ తో ఇంకా ఎవరెవరికి లింక్స్ ఉన్నాయనే అంశాన్ని ఎన్ఐఏ దర్యాప్తులో బయటికి



# అధికారం కోసం రాజకీయ డ్రామాలు

- ఎందరో ఉద్యమకారులను మింగిన బిఆర్ఎస్
- అధికారం కోసం ఏమైనా చేసే కెసిఆర్ కుటుంబం
- ఎందరో రాజకీయ జీవితాలను నాశనం చేసిన ఘనత
- కెసిఆర్ ఫ్యామిలీపై మండిపడ్డ ఎమ్మెల్యే యెన్నం

**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** బీఆర్ఎస్‌లో కవిత ఎపిసోడ్ తెలంగాణ రాజకీయాల్లో సంచలనం సృష్టిస్తున్నాయి. కవిత తన తండ్రి కేసీఆర్‌కు లేఖ రాయడం, లేఖలోని అంశాలు, శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఆమె చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారింది. అలాగే కవిత కొత్త పార్టీ పెట్టబోతున్నారనే ప్రచారం కూడా జరుగుతోంది. అయితే కల్వకుంట్ల కుటుంబంలో జరుగుతున్న పరిస్థితులపై అధికారపక్ష నేతలు తమదైన రీతిలో స్పందిస్తున్నారు. ఇందంతా డ్రామా అటూ కొట్టిపారేస్తున్నారు. తాజాగా మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పందిస్తూ.. కల్వకుంట్ల ఫ్యామిలీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. సొంత కుటుంబ సభ్యులు ఒకరి గొంతు ఒకరు కోసుకుంటున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. అధికారంలోకి వచ్చేందుకే ఇలాంటి కుతంత్రాలకు తెరతీశారంటూ మండిపడ్డారు. ఇదంతా కేవలం స్టంట్ రాజకీయమని అన్నారు. భారత దేశం కర్మ భూమి అని.. ఇక్కడి పాపలకు ఇక్కడే శిక్ష అనుభవించాలన్నారు. ఉద్యమకారుల గొంతులను కొడుకు, బిడ్డలు కోశారని.. అందులో కవిత పాత్ర కూడా ఉందని ఆరోపించారు. ఎంతో మంది రాజకీయ జీవితాలతో ఆడుకున్న కుటుంబం వాళ్ళది అంటూ కల్వకుంట కుటుంబంపై విమర్శలు గుప్పించారు. సొంత కుటుంబాన్ని మేనేజ్ చేసుకోలేని వ్యక్తి తెలంగాణను మళ్ళీ ఎలా పాలిస్తారని ప్రశ్నించారు. కేసీఆర్ చేతుల్లో రాష్ట్రం ఉంటే తెలంగాణ నాశనం అవుతుందని అప్పుడే చెప్పానన్నారు. పనికి రాని ప్రాజెక్టులు కట్టి.. అప్పులు ప్రజలకు రుద్దారని ఫైర్ అయ్యారు. అధికారం లేకపోతే ఒక్క నిముషం కూడా ఉండలేని కుటుంబం అని.. సొంత కుటుంబం సభ్యులు ఒకరి గొంతు ఒకరు కోసుకుంటున్నారని అన్నారు. దీనితో ప్రజలకు ఎలాంటి సంబంధం లేదన్నారు. అధికారంలోకి రావడానికే కుట్రలు కుతంత్రాలు చేస్తున్నారని ఆరోపించారు. కేకే, మహేందర్ రెడ్డిని గెంటేసింది తమరు కాదా అని ప్రశ్నించారు. టీఆర్ఎస్ పెట్టడానికి, అధికారంలోకి రావడానికి కృషి చేసిన వేలమంది గొంతులు తడిగుడ్డతో కోశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలకు కల్వకుంట్ల కుటుంబం కొత్త సినిమా చూపిస్తోందని అటూ కామెంట్స్ చేశారు. పాలనకు కేటీ-ఆర్ అనర్హుడని కవిత చెబుతోందన్నారు. కేసీఆర్ అధికారం కోసం మాత్రమే రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. అధికార దాహం కోసం చూస్తున్నారన్నారు. కేసీఆర్‌ను మరోసారి అధికారంలో కూర్చోబెట్టడానికి ప్రజలు సిద్ధంగా లేరని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. వీరి డ్రామాలు ఇక చాలించాలని, ప్రజలుకూడా వీరి రాజకీయాలు గమనించాలని అన్నారు.

## లేఖలు, లీకులు కాదు..వాస్తవాలు చెప్పండి

### కవితకు ఎంపి చామల సూటి ప్రశ్న

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** ఎమ్మెల్సీ కవిత బీఆర్ఎస్ గురించి వాస్తవాలు చెప్పాలని అనుకుంటే లేఖలు, లీకులు కాదని.. అందుకు అవసరమైన ఆధారాలు కవిత బయటపెట్టాలని భువనగిరి కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కోరారు. కేసీఆర్ హయాంలో పదేళ్లలో జరిగిన అవినీతిపై కవిత దర్యాప్తు కోరాలని అన్నారు. గురువారం ఢిల్లీలో కిరణ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. దెయ్యాలు ఎవరో కవిత బయటపెట్టాలని.. దర్యాప్తు కోరాలని చెప్పారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కలిసి రాజకీయాలు చేస్తున్నాయని తమ నేతలు మొదటి నుంచి చెబుతునే ఉన్నారని గుర్తుచేశారు. ఈరోజు కవిత వ్యాఖ్యలు దాన్ని నిజం చేశాయని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్‌కి కవిత అవసరం లేదని.. తమకు సమర్థమైన నాయకత్వం ఉందని.. తమ పార్టీలోకి కొత్త వాళ్లు అవసరం లేదని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

## కేసీఆర్ అసలు రంగు బయటపడింది: బీర్ల ఐలయ్య

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** కవిత వ్యాఖ్యలతో కేసీఆర్ అసలు రంగు బయటపడిందని తెలంగాణ ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. బీజేపీలో బీఆర్ఎస్‌ను కలపాలని ఆయన చూసినట్లు- బయటపడిందని అన్నారు. గురువారం గాంధీభవన్‌లో బీర్ల ఐలయ్య మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్, బీజేపీ మధ్య ఉన్న ముసుగు తొలగిపోయిందని చెప్పుకొచ్చారు. లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీకి 8 సీట్లు రావడానికి బీఆర్ఎస్ పార్టీనే కారణమని అన్నారు. కాంగ్రెస్‌ను దెబ్బ తీయడానికి ఆ రెండు పార్టీలు ఏకమయ్యాయని చెప్పారు బీర్ల ఐలయ్య. కేసీఆర్ ఎందుకు బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేయాలనుకున్నారో కవిత బయట పెట్టాలని బీర్ల ఐలయ్య కోరారు. కేటీఆర్ బండారాన్ని కవిత బయట పెట్టిందని చెప్పుకొచ్చారు. పార్టీ నుంచి కవితను బయటకు పంపించడానికి కేటీఆర్ కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. సొంత చెల్లిని చూసి ఓర్వలేని కేటీఆర్ తెలంగాణ ఆడబిడ్డలను ఎలా గౌరవిస్తారని ప్రశ్నల వర్షం కురిపించారు.

# అమెరికాలో జోగినిపల్లి సంతోష్ రావుకు 1000 ఎకరాలు..?

(మొదటి పేజీ తరువాయి)

కేసీఆర్ వెనుక ఉండి భారీగా అక్రమాస్తులు, భూములు సంపాదించాడని ఆరోపించారు. సంతోష్ రావు వద్ద వందల కోట్ల డైమాండ్స్ ఉన్నాయని..ఒక్కోటి రూ.50 కోట్ల విలువైన డైమండ్స ఉన్నాయని చెప్పారు. గతంలో చెప్పులు లేని సంతోష్ రావుకు మూడు ఫామ్ హౌజ్ లు ఉన్నాయన్నారు. ఇంకా ఇక్కడ ఫామ్ హౌజ్ లు, బిల్డింగ్ లు ఎందుకని చెప్పి..అమెరికాలో 1000 ఎకరాలు సమకూర్చుకున్నాడన్నారు. కేటీఆర్, కవిత, హరీష్ రావు ల ఆస్తులకంటే సంతోష్ రావు ఒక్కడి ఆస్తులే అంతకంటే ఎక్కువగా ఉన్నాయని రమ్యా రావు ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ లో సంతోష్ రావు కీలకమని..ట్యాపింగ్ ద్వారా అక్రమ ఆస్తులు కూడబెట్టుకున్నాడన్నారు. కేసీఆర్ కు వచ్చే ఫోన్లు ముందుగా సంతోష్ రావే ఎత్తి తనకు నచ్చిన వారికే కేసీఆర్ అపాయింట్ మెంట్ కల్పించేవారన్నారు. సంతోష్ రావును టానిక్ కేసు, హరిత హారం అక్రమాలపై విచారణ చేయాలన్నారు. రాజస్థాన్, మధ్యప్రదేశ్, కేరళ





తదితర రాష్ట్రాలలో చాలా లావాదేవిలు ఉన్నాయని ఆరోపించారు. కేసీఆర్ కుటుంబం రాజకీయంగా దెబ్బతినడానికి..అవినీతి ఆరోపణల్లో కూరుకుపోవడానికి..అన్ని అనర్థాలకు సంతోష్ రావే కారణమన్నారు. కాంగ్రెస్ లో బీఆర్ఎస్ విలీన చర్చలు ఇప్పటికి కొనసాగుతున్నాయని..కవిత సైతం కాంగ్రెస్ హైకమాండ్ ను సంప్రదించిందన్నారు.

కాగా గతంలోనూ రమ్యారావు సంతోష్ రావుపై పలు ఆరోపణలు చేశారు. బీఆర్ఎస్ అవిర్భావ సమయంలో చెప్పులు కూడా లేని సంతోష్ రావుకు 2007 లో రూ. 7 కోట్ల ఆస్తులకు చేరాడని..2013లో ఆయన గ్రానైట్ క్వారీ భాగస్వామ్యాన్ని తీసుకున్నారని వెల్లడించారు. 2015 లో మిడ్ మానేరు ముంపు బాధితుడిగా 2 గుంటల పట్టా తీసుకున్నారని%ా% ఇప్పుడు కోకాపేట వంటి ప్రాంతాల్లో ఆయనకు 200 ఎకరాల భూమి ఉందని%ా% ఇదంతా ఎలా వచ్చిందని గతంలో ప్రశ్నించారు. కరీంనగర్ జిల్లాలో గ్రానైట్ మాఫియా సంతోష్ రావు అండదండలతోనే సాగుతోందని ఆరోపించారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని సంతోష్ పెద్ద ఎత్తున భూకబ్జాలకు పాల్పడ్డాడని..2007 లో ఎలగందుల లో తాను 2 ఎకరాల భూమిని కొనుగోలు చేశానని%ా% ఆ భూమిని సంతోష్ ఆక్రమించాడని ఆరోపించారు. సంతోష్ రావు శకుని..ఆర్థిక నేరగాడు అని తరుచు సంతోష్ రావు లక్ష్యంగా పలు ఆరోపణలు చేస్తున్న రమ్యారావు మరోసారి సంచలన ఆరోపణలు చేయడంతో అవి వైరల్ గా మారాయి.

# ప్యాకేజీ లభిస్తే..బిజెపిలో బిఆర్ఎస్ విలీనం ఖాయం

- ఇలాంటి రాజకీయాలతోనే బిజెపి నష్టపోతోంది
- లేకుంటే ఎప్పుడో అధికారంలోకి వచ్చేది
- కవిత వ్యాఖ్యల నేపథ్యంలో రాజాసింగ్ సంచలన కామెంట్స్

**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాజకీయాల్లో ఎమ్మెల్సీ కవిత ఎపిసోడ్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. అయితే.. ఆమె తాజాగా చేసిన వ్యాఖ్యలు సంచలనం రేపుతున్నాయి. బీఆర్ఎస్‌ను బీజేపీలో కలిపేందుకు ప్రయత్నిస్తున్నారని, అందుకు అడ్డుగా ఉన్న తనను తొలగించేందుకు ప్రయత్నిస్తున్నారని ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. అయితే.. కవిత కామెంట్లపై బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆఫ్ ది రికార్డు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలు నిజమేనని తాను భావిస్తున్నానంటూ తెలిపారు. బీజేపీకి చెందిన కొంతమంది నేతలు పెద్ద ప్యాకేజీ లభిస్తే బీఆర్ఎస్‌లోకి వెళ్లేందుకు కూడా సిద్ధంగా ఉంటారని వ్యాఖ్యానించారు. ప్రతి ఎన్నికల్లో మా వాళ్లు కుమ్మక్కై-పోతారు, అందుకోసమే బీజేపీకి ఎంతో నష్టం జరిగిందని రాజాసింగ్ అన్నారు. ఇప్పటి వరకు బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేకపోయినది, ఎందుకు అనే విషయాన్ని సీరియస్‌గా ఆలోచించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. చెబితే వారిని సస్పెండ్ చేస్తారు. అందుకే కార్యకర్తలు గానీ, నాయకులు గానీ పాపం నోరు మూసుకొని కూర్చుంటున్నారని ఆయన వాపోయారు. ఇదే సందర్భంగా బీఆర్ఎస్‌పై రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీలో బీఆర్ఎస్ విలీనంపై ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలు నిజమే అని అనుకుంటున్నాని అన్నారు. ఒకవేళ బీజేపీ, బీఆర్ఎస్ కలిసిపోతే వచ్చే ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి పోటీ చేయాలని అనుకుంటే ఎక్కడి నుంచి నిలబడాలి అనేది కూడా బీఆర్ఎస్ వాళ్లే డిసైడ్ చేస్తారన్నారు. గతంలో కూడా ఇదే జరిగిందని అందుకే బీజేపీ నష్టపోయిందని అన్నారు. ప్రతీ ఎన్నికల్లో తమ పార్టీ నేతలు కుమ్మక్కయ్యారని ఆరోపించారు. దీని వల్ల బీజేపీ చాలా నష్టపోయిందంటూ వ్యాఖ్యలు చేశారు. ప్రతి



ఒక్క భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు ఈ విషయం తెలుసని.. అయినా ఎవరూ బయటపడరన్నారు. ఈ విషయాన్ని పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకు వెళ్తే సస్పెండ్ చేస్తారనే భయంతో కార్యకర్తలు, అధికారులు నోరు మూసుకుని కూర్చున్నారంటూ ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్ర స్థాయిలో వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు రాజాసింగ్ ఓ లేఖను విడుదల చేశారు. అయితే సొంత పార్టీపై విమర్శలు చేయడం రాజాసింగ్‌కు కొత్తేమీ కాదు. గతంలో కూడా బీజేపీపై పలు విమర్శలు చేశారు. పదేళ్ల పాటు- బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో పూర్తి స్థాయిలో అధికారపార్టీకి తొత్తులుగా మారేందుకు బీజేపీ రాష్ట్ర నాయకత్వం ప్రయత్నం చేసిందని ఆరోపించారు. అధికారంలో ఎవరు ఉంటే వారితో చేతులు కలుపుతూ వారికి వంత పాడటం అనేది బీజేపీ రాష్ట్ర నాయకుల్లో కొంతమందికి అలావాటు- అయ్యిందని, పాత స్క్రాబ్‌ను తీసివేస్తే తప్ప పరిష్కారం లభించదంటూ గతంలో కూడా రాజాసింగ్ హాట్ కామెంట్స్ చేసిన విషయం తెలిసిందే.



# కెసిఆర్ ఫ్యామిలీ డ్రామాలు అదుర్స్

### కవిత లేఖ..వ్యాఖ్యలతో మరింత స్పష్టం: ఆది శ్రీనివాస్

**కరీంనగర్, (క్రైమ్ మిర్రర్):** బిఆర్ఎస్‌లో రాజకీయ డ్రామాలు పరాకాష్టకు చేరాయని, డాడీ డాటర్ లేఖపై ప్రజల్లో చర్చ జరుగుతోందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. కవిత లేఖతో కేసీఆర్ ఫామ్ హౌస్‌కే పరిమితం అయ్యారని ప్రజలు గ్రహించారన్నారు. అలాగే తాజాగా కవిత వ్యాఖ్యలు చూస్తుంటే ఫ్యామిలీ గొడవలు తారాస్థాయికి చేరాయని అర్థం అవుతోందన్నారు. తెలంగాణ ప్రజలను వంచింది, ఎందరో ఉద్యమకారులను అణచివేసి అధికారం అనుభవించారని అన్నారు. అధికారం కోసం రాష్ట్రం ఏమైనా ఫర్వాలేదని అప్పులు చేసిన ఘనమైన కుటుంబం వారిదని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం విచారణ సమయంలో ఇలాంటి డ్రామాలను ప్రజలు గమనించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పని తీరును ప్రజలు మెచ్చుకుంటున్నారని తెలిపారు. తాము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కేసీఆర్‌పై చేసిన ఆరోపణలు నిజమే అని కవిత లేఖతో స్పష్టమైందని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.

# 2న అసైన్డ్ భూములకు పట్టాల పంపిణీ

- ధరణి కష్టాలు రిపీట్ కాకుండా భూమాత
- భూసమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించాలి
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి



**ఖమ్మం, (క్రైమ్ మిర్రర్):** జూన్2 న భూమి లేని నిరుపేద రైతులు ఎవరైతే అసైన్డ్ భూములను సేద్యం చేస్తున్నారో వారికి పట్టాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి నిర్ణయించినట్లు- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. అధికారులతో జరిగిన సమావేశంలో పొంగులేటి కీలక సూచనలు చేశారు. ధరణిలో ఏర్పడ్డ ఇబ్బందులు మళ్ళీ రిపీట్ కావద్దని, ఎట్టి పరిస్థితుల్లో పొరపాట్లు- జరగొద్దని తెలిపారు. చిన్న చిన్న భూముల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. రెవెన్యూ అధికారులు సరదాల కోసం ఉద్యోగాలు చేయొద్దని స్పష్టం చేశారు. ఇది పేదల ప్రభుత్వం, అలసత్వం వహిస్తే ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రెవెన్యూలో ఎవరికీ సెలవులు ఇవ్వొద్దని సూచించారు. ఫారెస్ట్ అధికారులు సంయమనం పాటించాలని తెలిపారు. గిరిజన రైతులను ఇబ్బందులకు గురిచేయొద్దు, ఒక్క కొత్త చెట్టు- కూడా నరక నివ్వొద్దని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. ఇదే అదును చూసుకొని అటవీ అధికారులు చాలా ఇబ్బందులు గురిచేస్తున్నారని.. ఇక నుంచి పోడు సాగుగూర్చి బానర్ ఐటమ్ కథనాలు రావొద్దన్నారు. పోడు భూముల విషయంలో ప్రభుత్వం చాలా క్లియర్ గా ఉందని స్పష్టం చేశారు. బీజేపీ అధికారం ఉన్నా రాష్ట్రాల్లో కూడా ఇంటికి 5 లక్షలు ఇవ్వడం లేదని.. పేదవాడికి మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు, పైరవీలు చేయొద్దని తెలిపారు. ఒకటికి పది సార్లు చెప్తున్న అనర్హులకు కాకుండా ఇల్లు ఇస్తే సస్పెండ్ కాదు, అంతకన్నా పెద్ద శిక్ష ఉంటుందని హెచ్చరించారు. ఒక్క రూపాయి లంచం తీసుకున్న సహించేది లేదు... ఇందిరమ్మ ఇళ్ల ముసుగు లో ఇసుక అక్రమ రవాణా జరగకుండా చూసుకోవాలన్నారు. నియోజక వర్గానికి 3500 ఇల్లు కాకుండా ఐటిడిఏ పరిధిలో ఇంకా పెంచుదామని తెలిపారు.



# ఇవి తింటే అందం, ఆరోగ్యం..!

మామిడి తొక్కలో శరీరానికి అవసరమైన మంచి పోషకాలు ఉంటాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. మామిడి తొక్కను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయట. విటమిన్ ఎ, సి, కె వంటి ముఖ్యమైన విటమిన్లు మామిడి తొక్కలో ఎక్కువగా ఉంటాయి. అంతే కాదు ఫోలేట్, మెగ్నీషియం, పొటాషియం, కోలిన్ వంటి ఖనిజాలు కూడా ఇందులో పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలు మన శరీరంలో పోషకాల సమతుల్యతను అందించడమే కాకుండా జీర్ణవ్యవస్థను కూడా బలపరుస్తాయి. మామిడి తొక్కను తొక్క తీసుకోకుండా నేరుగా తింటే కష్టంగా ఉంటుంది. అందుకే తొక్కను చిన్న ముక్కలుగా కట్ చేసి నీటిలో ఉడకించి అందులో కొద్దిగా తేనె, నిమ్మరసం కలిపి తాగితే రుచిగా ఉంటుంది. ఇది రక్తాన్ని శుభ్రం చేయడంలో శరీరంలో ఉండే హానికర పదార్థాలను తొలగించడంలో సహాయపడుతుంది. రోజూ ఇలా తీసుకుంటే శరీరంలో కాలుష్యం తగ్గి ఆరోగ్యం మెరుగుపడుతుంది. మామిడి తొక్కలో యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు కూడా ఎక్కువగా ఉండటం వల్ల శరీరంలో హానికరమైన ఫ్రీ రాడికల్స్ నుంచి రక్షణ ఇస్తుంది. ఇవి వివిధ రకాల జబ్బులు, మధుమేహం, గుండె సంబంధిత సమస్యలను నివారించడంలో సహకరిస్తాయి. అంతే కాకుండా ఇది శరీరంలో వృద్ధాప్య చర్యలను కూడా ఆలస్యం చేస్తుంది. ప్రతిరోజూ కూరగాయలతో మాత్రమే కాకుండా.. మామిడి తొక్కతో కూడా పచ్చడి చేయడం చాలా రుచికరంగా ఉంటుంది. తొక్కను సన్నగా తరిగి ఆవాల పొడి, ఉప్పు, మిరప పొడి నూనెతో కలిపి కొన్ని రోజులు నిల్వ ఉంచితే అద్భుతమైన పచ్చడి తయారవుతుంది. ఇది భోజనానికి మరింత రుచిని ఇస్తూ ఆకలిని పెంచుతుంది. ఈ పచ్చడితో మీరు సాధారణంగా తినే ఆహారం కంటే ఎక్కువ ఆహారం కూడా తినగలుగుతారు.మామిడి తొక్కలో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఆహారం శరీరంలో బాగా జీర్ణమై, అవసరమైన పోషకాలు సరిగ్గా శోషించబడతాయి. దీని వల్ల శరీరం బరువు పెరగకుండా తగినంత శక్తి పొందుతుంది. కాబట్టి బరువు నియంత్రణ చేయాలనుకునే వారికి మామిడి తొక్క చాలా ఉపయోగకరం. ఇంకో మంచి విషయం ఏంటంటే.. మామిడి తొక్కలో ఉన్న విటమిన్ సి చర్మ ఆరోగ్యానికి మంచిది. దీనివల్ల చర్మం ప్రకాశవంతంగా మారుతుంది. మొటిమల సమస్యలు తగ్గిపోతాయి. వృద్ధాప్యం వల్ల వచ్చే ముడతలు కూడా తగ్గుతాయి. పరిశోధనల ప్రకారం గర్భిణీ స్త్రీల ఆరోగ్యానికి మామిడి తొక్క చాలా ఫలప్రదం. ఇది ఫోలేట్ ని అందించి శిశువు ఆరోగ్యంగా పెరగడానికి అవసరమైన పోషకం అందిస్తుంది. అందుకే గర్భధారణ సమయంలో సరైన మోతాదులో మామిడి తొక్కను తీసుకోవడం మంచిది. వంటల్లో కూడా మామిడి తొక్కను సులభంగా ఉపయోగించవచ్చు. పచ్చడి, చట్నీ రూపంలో తీసుకోవడం లేదా ఉడికించి తేనె, నిమ్మరసం కలిపి తాగడం వలన ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. దీన్ని తరచుగా ఆహారంలో చేర్చడం ద్వారా ఆరోగ్యం మెరుగుపడుతుందని నిపుణులు సూచిస్తున్నారు. మామిడి తొక్కలోని విటమిన్లు, ఖనిజాలు యాంటీ ఆక్సిడెంట్ల కారణంగా ఇది మన ఆరోగ్యానికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

# తక్కువ ధరకే దొరుకుతాయి..

## లాభాలు మాత్రం లెక్కలేనన్ని..!

వేసవి కాలంలో శరీరం వేడికి గురవుతుంది. అలాంటప్పుడు సహజంగా చల్లదనం కలిగించే ఆహార పదార్థాల వైపు మనం ఆసక్తి చూపిస్తాం. అలాంటి పండ్లలో తాటి ముంజలు మొదటిది. ఈ చిన్న చిన్న ముంజలలో ఉన్న పోషకాలు ఎన్నో ఆరోగ్య సమస్యలను దూరం చేస్తాయి. వేసవి దాహానికి పరిష్కారం మాత్రమే కాదు.. శరీరానికి సమతుల్యం ఇచ్చే సహజ మార్గంగా తాటి ముంజలు నిలుస్తున్నాయి. తాటి ముంజలలో ఉండే సహజ ఫైబర్ పదార్థాలు పేగులకు నెమ్మదిగా పని చేసేలా చేయడమే కాకుండా.. ఆహారం సులభంగా జీర్ణమయ్యేలా చేస్తాయి. రోజూ కొన్ని ముంజలు తీసుకుంటే కడుపు సంబంధిత సమస్యలు తగ్గే అవకాశం ఉంది. తరచూ అజీర్తి, ఉబ్బరంతో బాధపడేవారికి ఇవి సహాయంగా ఉంటాయి. వేసవిలో వేడి వల్ల శరీరంలో నీటి స్థాయి తగ్గిపోతుంది. అలాంటి సమయంలో తాటి ముంజలు తీసుకోవడం ద్వారా శరీరానికి అవసరమైన తేమను తిరిగి పొందవచ్చు. ఇవి శరీరాన్ని లోపల నుండి చల్లబరుస్తాయి. వేడి గాలుల కారణంగా వచ్చే నీరసం, తలనొప్పుల నుంచి ఉపశమనం కలుగుతుంది. కేలరీలు తక్కువగా ఉండటంతో తాటి ముంజలు బరువు తగ్గే ప్రయత్నంలో ఉన్నవారికి సరైన ఎంపిక. ఇవి తక్కువ మోతాదులోనే పొట్ట నిండిన అనుభూతిని ఇస్తాయి. దీని వల్ల ఎక్కువ ఆకలి అనిపించదు. బయట జంక్ ఫుడ్ తినడం తగ్గుతుంది. ఆరోగ్యంగా తినే అలవాటు పెరుగుతుంది. తాటి ముంజల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మానికి మంచి సహాయం చేస్తాయి. ఇవి చర్మాన్ని శుభ్రంగా ఉంచుతాయి. ఎండ వల్ల కలిగే దద్దుర్లు, ఎరుపు, పొడితనాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. వేసవిలో చర్మాన్ని రక్షించుకోవడానికి తాటి ముంజలు మంచిగా పనిచేస్తాయి. తాటి ముంజలలో ఉండే సహజ చక్కెరలు శరీరానికి తక్షణ శక్తిని ఇస్తాయి. వేసవిలో వేడి వల్ల అలసట వచ్చినప్పుడు కొన్ని తాటి ముంజలు తింటే శరీరం తిరిగి ఉత్సాహంగా మారుతుంది. కాఫీ, ఎనర్జీ డ్రింకుల కన్నా ఇవి ఆరోగ్యానికి మంచివి. తాటి ముంజలు శరీరంలో ఉన్న హానికరమైన పదార్థాలను బయటకు పంపించడంలో సహాయపడతాయి.

# నాలుగేళ్ల 'అగ్నిపథ్' ఎవరి కోసం?





భారత్‌కు ఏడు పొరుగు దేశాలతో భూ, సముద్ర సరిహద్దులున్నాయి. ఇవి వరుసగా 14,868 కిమీ, 7,000 కిమీ (మొత్తం 21,868 కిమీ). ఒక్క బంగ్లాదేశ్‌తోనే 4,026 కిమీ భూ సరిహద్దు ఉంది. వీటిలో చాలా వరకు కంచె గాని, బి.ఎస్.ఎఫ్ పహారా గాని లేదు. ఇక, పాకిస్తాన్‌తో 3,323 కిమీ సరిహద్దు ఉంది. భారత్‌కు పొరుగు దేశాలతో సత్సంబంధాలనేవి గతానికి సంబంధించినవి. సోవియట్ రష్యా పతనం తర్వాత, యుద్ధ పరిస్థితిలో భారత్‌కు ప్రత్యక్షంగా అండగా నిలిచే దేశం ప్రపంచంలో మరేదీ లేదు. పైగా దేశంలో సైన్యం వినియోగం పెరుగుతోంది! అంతే కాదు. త్రివిధ దళాలు ఒకేసారి యుద్ధంలో పాల్గొనడం అసాధ్యం. ఈ పరిస్థితుల్లో, సైన్యాన్ని బలహీనపరిచే ఒక ప్రాజెక్టును ప్రభుత్వం చేపట్టడం చాలా ప్రమాదకరం. ఈ చర్యను ఖండించాలి కూడా. భారత ఆర్మీ 12 లక్షల మంది సైనికులతో ప్రపంచంలోనే రెండవ అతి పెద్ద సైనిక దళం. ప్రతి సంవత్సరం 55,000 మంది సైనిక సిబ్బంది పదవీ విరమణ చేస్తున్నారు. ప్రతి సంవత్సరం సగటున 60,000 మంది సైన్యంలోకి నియమితులవుతున్నారు. దేశంలోనే అతి పెద్ద ఉద్యోగ సంస్థ సైన్యం. భారత సైనికుల శారీరక, మానసిక బలం, వృత్తి నైపుణ్యాలు, క్రమశిక్షణ, సామర్థ్యం, దేశభక్తి, త్యాగాలు ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు పొందుతున్నాయి. దీనికి కారణం అధిక-నాణ్యత, దీర్ఘకాలిక సైనిక శిక్షణా పద్ధతులు. ఆర్మీ లోని ఒక్కో సైనికుడు ఏడు సంవత్సరాల పాటు అత్యంత కఠినమైన శిక్షణ పొందుతాడు. శిక్షణలో విజయం సాధించిన వారిని యుద్ధ భూమిలో సైనికులకు సహాయకులుగా నియమిస్తారు. అక్కడ అవసరమైన అనుభవాన్ని గడించడానికి సైనికులను సహాయకులుగా నియమిస్తారు. అప్పుడు వారు నేరుగా యుద్ధంలో పాల్గొనవచ్చు. సైనికులకు ఇటువంటి సుదీర్ఘ శిక్షణ ఇవ్వడమనేది చాలా సాధారణమైన విషయం. 15 సంవత్సరాలపాటు సైన్యంలో సేవ చేసిన ఒక సైనికుడు ఉద్యోగ విరమణ చేసినప్పుడు 7 సంవత్సరాల శిక్షణతో కూడిన 15 సంవత్సరాల పని అనుభవమున్న సైనికుడిని ఆర్మీ కోల్పోతుంది. కఠోరమైన వ్యాయామం, క్రమశిక్షణ, సమతుల ఆహారం, అనుకూలమైన పని వాతావరణం, ఐక్యతా భావం, దేశం కోసం పని చేయాలనే మక్కువ వంటివన్నీ పౌర సమాజంలోని తోటివారితో పోలిస్తే రిటైర్మెంట్ సమయంలో ఆర్మీ జవాన్ శారీరక, మానసిక ఆరోగ్యంతో చురుకుగా వుంటాడు. 32 నుంచి 36 ఏళ్ల మధ్య సైనిక సిబ్బంది ఉద్యోగ విరమణ చేయాలనే నియమాన్ని దేశ తొలి రక్షణ దళాధిపతి, దివంగత బిపిన్ రావత్ వ్యతిరేకించారు. వీరిలా నైపుణ్యం, క్రమశిక్షణ కలిగిన మానవ వనరులను మరో 15 సంవత్సరాలు ఉపయోగించడం ఆర్మీకి ఎంతో ప్రయోజనకరమని ఆయన విశ్వసించారు. 62 సంవత్సరాల వయస్సులో ఉన్న ఒక సైనిక అధికారి ఆశించిన సామర్థ్యం, నాణ్యత, వేగంతో సేవలను అందించగలిగినప్పుడు 32-36 సంవత్సరాల మధ్య వయస్సుగల జవాన్ ఏ కారణం చేత ఆవిధంగా పనిచేయలేడనే ప్రశ్నను ఆయన లేవనెత్తారు. సైనిక సిబ్బంది ఉద్యోగ విరమణ వయస్సును 58 సంవత్సరాలకు పెంచాలని ఆయన ప్రభుత్వానికి లిఖితపూర్వక ప్రతిపాదనను సమర్పించారు. అయితే, సైనికుల రిటైర్మెంట్ వయస్సు, సైన్యం సగటు వయస్సు ఎంత ఉండాలనే దానిపై సైన్యంలో భిన్నాభిప్రాయాలు ఉన్నాయి.

యుద్ధం ప్రజలకు హాని కలిగిస్తుంది. ఈ ప్రపంచం యుద్ధం నుండి విముక్తి పొందితే మంచిది. ప్రపంచంలో యుద్ధానికి, సైన్యానికి ఖర్చు చేసే భారీ మొత్తాన్ని ప్రజా సంక్షేమం కోసం ఉపయోగించినట్లయితే ప్రపంచ ముఖచిత్రమే మారిపోతుంది. కానీ దాడి, దురాక్రమణ, యుద్ధం నిజమైనప్పుడు, దేశ ప్రయోజనాల కోసం సైన్యానికి డబ్బు కేటాయించేందుకు ఏ దేశమూ ఏమాత్రం వెనుకాడదు. సైన్యం సగటు వయస్సు తగ్గింపును, సైన్యం మీద చేసే ఖర్చు తగ్గింపును కారణంగా చూపించిన మోడీ ప్రభుత్వం 2022 నుండి 'లెఫ్టినెంట్' స్థాయి కంటే దిగువన ఉన్న అన్ని శాశ్వత పోస్టులకూ నియామకాలను నిలిపివేసింది. 'అగ్నిపథ్' ద్వారా మాత్రమే సైనిక నియామకాలు చేపట్టాలని నిర్ణయించింది. వాస్తవం ఏమిటంటే%ఔ%సైన్యానికి, దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్న ఈ అగ్నిపథ్ ప్రాజెక్టును ఉపసంహరించు కోవాలని, సైన్యంలో భారీ ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ, వ్యక్తిగతంగా లేదా సమిష్టిగా ఒక ప్రజా ఉద్యమాన్ని నిర్మించడానికి%ఔ%వామపక్షాలు మినహా ఏ బిజెపి యేతర పార్టీ కూడా చొరవ తీసుకోలేదు. 17 నుండి 21 సంవత్సరాల మధ్య వయస్సుగల యువకులను 'అగ్నివీర్ ప్రాజెక్ట్' కింద 4 సంవత్సరాల పాటు సైన్యంలో నియమించుకుంటారు. ఏటా 46,000 మంది అగ్నివీర్ సిబ్బందిని నియమిస్తారు. వీరిలో 75 శాతం మంది (34,500) 4 సంవత్సరాల తర్వాత 25 సంవత్సరాల వయస్సులో రిటైర్ అవుతారు. మిగిలిన 25 శాతం మంది (11,500) 4 సంవత్సరాల తర్వాత శాశ్వత సైనిక సిబ్బందిగా నియమితులవుతారు. ఇతర శాశ్వత నియామకాలేవీ ఉండవు.

2019 జనవరి 1 నాటికి, సైన్యంలో 1,04,653 ఖాళీలు ఉన్నాయి. 2019 నుండి 2023 వరకు నాలుగు సంవత్సరాలలో శాశ్వత నియామకాలు జరగలేదు. 2025 వరకు శాశ్వత నియామకాలు ఉండవు. సంవత్సరానికి సగటున 55,000 ఉద్యోగ విరమణలతో 2026 జనవరి 1 నాటికి సైన్యంలో (1,04,653 ం 55,000 7) 4,89,653 ఖాళీలు ఉంటాయి. 12 లక్షల మంది సైనికుల స్థానంలో 7 లక్షల మంది సైనికులు ఎంత పని చేయగలరు? అత్యవసర సమయాల్లో సైన్యానికి సహాయం చేయగల సెంట్రల్ సివిల్ డిఫెన్స్ ఫోర్స్‌లో 2022 జనవరి1 నాటికి 2,50,000 ఖాళీలు ఉన్నాయి. సైన్యంలో ఇంత పెద్ద సంఖ్యలో ఖాళీలున్న సమయంలో ఒకవేళ యుద్ధాన్ని ఎదుర్కోవాల్సి వస్తే! పౌర రక్షణ మాటేమిటి? దేశం ఇబ్బందుల్లో పడుతుందని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. 2026 నుండి ఏటా 11,500 మంది అగ్నివీర్‌లను శాశ్వత స్థానాలకు నియమిస్తారు. చాలా పెద్ద సంఖ్యలో సైనికులు ఉద్యోగ విరమణ చేస్తారు. కాబట్టి 2026 నుండి, ఈ 7 లక్షలుగా వున్న సైన్యం సంఖ్య ప్రతి సంవత్సరం తగ్గుతూనే ఉంటుంది. మూడవది-నాలుగు సంవత్సరాల అగ్నివీర్ లను 6 నెలల నామ్ కే వాస్తే శిక్షణ తర్వాత నేరుగా యుద్ధానికి పంపుతారు. ఏడేళ్ల శిక్షణ తర్వాత సైన్యానికి సహాయకులుగా వెళ్లడానికి కేవలం ఆరు మాసాల శిక్షణతో సైనికులకు సహాయకులుగా పంపడానికి ఎంత వ్యత్యాసం వుంటుంది? ఇది ప్రత్యామ్నాయం అవుతుందా? యుద్ధం జరిగే అవకాశం ఉన్న దేశాలు తమ దళాల సంఖ్యను పెంచడంతో పాటు శిక్షణా వ్యవధిని, నాణ్యతను నిరంతరం మెరుగు పరుస్తున్నాయి. యుద్ధ భూమిలో సైనిక శిక్షణ పొందిన శత్రు సైనికులతో పోటీ పడటానికి 6 నెలల శిక్షణతో నాలుగేళ్ల కాంట్రాక్ట్ సైనికులు ఏ మంత్రదండాన్ని ఉపయోగిస్తారు? 2026 నుండి ఏటా 60,000 మందికి బదులుగా 11,500 మంది అగ్నిమాపక సిబ్బందిని శాశ్వత స్థానాలకు నియమిస్తారు. అంటే ఏటా 48,500 శాశ్వత నియామకాలకు అవకాశం తగ్గిపోతుంది. దేశ జనాభాలో 50 శాతం 24 ఏళ్ల లోపువారు. 65 శాతం మంది 35 ఏళ్ల లోపువారు. జనాభా సగటు వయస్సు 27.5 సంవత్సరాలు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి చూసినట్లయితే ప్రస్తుతం దేశంలో నిరుద్యోగం అత్యధిక స్థాయిలో ఉంది. ప్రభుత్వ, ప్రైవేట్ రంగ ఉపాధి దాదాపు సున్నా. ప్రభుత్వం సంవత్సరానికి ఉద్యోగ అవకాశాల సంఖ్యను 45,500కు తగ్గించడం ద్వారా నిరుద్యోగుల సంఖ్యను పెంచింది. ఇది ఉద్యోగార్థులను నిరాశపరిచింది. నాలుగేళ్ల తర్వాత రిటైర్ అయిన అగ్నివీర్ లకు ఎటువంటి పెన్షన్ లభించదు. 4 సంవత్సరాల సర్వీస్ సమయంలో తమ నెలవారీ జీతం నుండి 30 శాతం చొప్పున పక్కన పెట్టిన రూ.5,04,000 (వడ్డీని మినహాయించి), ప్రభుత్వం నుండి రూ.6,67,000 పొందుతారు. నాలుగేళ్ల సర్వీస్ తర్వాత, 21-25 సంవత్సరాల మధ్య వయస్సులైన అగ్నివీర్‌లు ప్రతి సంవత్సరం 37,500 మంది తమ ఉద్యోగాలను కోల్పోయి మళ్ళీ ఉద్యోగ మార్కెట్‌లోకి ప్రవేశిస్తారు. 25 సంవత్సరాల వయస్సులో ఉద్యోగం చేస్తూ మళ్ళీ నిరుద్యోగిగా మారడం, నెలవారీ ఆదాయం పూర్తిగా ఆగిపోవడం ఇవన్నీ ఒకదానితో ఒకటి ముడిపడి వున్న సమస్యలు. ఈ 4 సంవత్సరాలు వారికి చదువుకోవడానికి లేదా మరో ఉద్యోగానికి సిద్ధం కావడానికి అవకాశం ఉండదు. కాబట్టి ఈ అగ్నిపథ్ సిబ్బంది అత్యంత పోటీ వాతావరణం వున్న ఉపాధి మార్కెట్‌లో కొత్త ఉద్యోగాలను పొందలేరని భావించవచ్చు. వాస్తవానికి, ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉద్యోగ విరమణ చేసిన సైనిక సిబ్బందికి కేటాయించిన 92-95 శాతం స్థానాలు ఎల్లప్పుడూ ఖాళీగా ఉంటాయి. భర్తీ చేయబడవు. ప్రభుత్వం సైన్యం కోసం రిజర్వు చేసిన ఉద్యోగాలను తగ్గించాలన్న 'వ్యూహా'న్ని వేసినప్పుడు%ఔ%అగ్నివీర్ అనే ఈ నాలుగేళ్ల కాంట్రాక్టు కార్మికులను ఉద్యోగ విరమణ తర్వాత ప్రభుత్వ కార్యాలయాల్లో నియమించడం చాలా కష్టం. ఈ విషయాన్ని పక్కన పెడితే, రిటైర్ అయిన వారికి ఆర్మీ ప్రదానం చేసే బ్యాచిలర్ డిగ్రీలను ఏ ప్రభుత్వమూ గుర్తించదు. ఆయుధాలను ప్రయోగించగల సామర్థ్యం ఉన్న అగ్నివీర్‌లు సంవత్సరానికి 37,500 మంది కఠోరమైన నిరుద్యోగ ప్రపంచంలోకి వచ్చిపడుతుంటారు. వారికి కడుపు నింపుకోవడమే సమస్య అవుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆలోచించారా? ప్రభుత్వ నిరాకరణకు నిరసనగా ఇంత పెద్ద సంఖ్యలో నిరుద్యోగ యువత ఒక ఉగ్రవాద సంస్థలో చేరితే తలెత్తే పరిణామాలను మోడీజీ ఆలోచించారా? ఆర్మీ ప్రయోజనాల దృష్ట్యా, దేశ ప్రయోజనాల రీత్యా, ఈ 'అగ్నివీర్' ప్రాజెక్టును వెంటనే ఉపసంహరించుకుని, సైన్యం-పౌర రక్షణలో ఉన్న అన్ని ఖాళీలను పూర్వపు పద్ధతిలో భర్తీ చేయడం ఎంతైనా అవసరం. జాతీయ భద్రత విషయంలో రాజీ పడటానికి ఆస్కారం లేదు. అవాస్తవ ఆలోచనలను అమలు చేయాలనుకోవడం కూడా సరి కాదు.

# బరువు తగ్గాలంటే వాకింగ్

## మైండ్ ఫ్రెష్ కావాలంటే యోగా..!



మన ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే.. ప్రతి ఒక్కరూ రోజూ కొంతసేపు శారీరక కదలికలు చేయడం అవసరం. అందులో ముఖ్యంగా వాకింగ్, యోగాసనాలు మన ఆరోగ్యాన్ని మెరుగుపరిచే రెండు ప్రముఖ మార్గాలు. వాకింగ్ అనేది ప్రత్యేకంగా నేర్చుకోవాల్సిన అవసరం లేని.. అందరూ సులభంగా చేయగలిగే వ్యాయామం. ఇది మన రోజువారీ జీవితంలో సాధారణంగా చేసే పనే అయినా.. దీనివల్ల ఆరోగ్యానికి చాలా లాభాలు ఉన్నాయి. ఉదయం సాయంత్రం కనీసం 30 నిమిషాలు నడిచే అలవాటు చేసుకుంటే.. శరీరంలో రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. ముఖ్యంగా గుండె సంబంధిత సమస్యలు వచ్చే ప్రమాదాన్ని తగ్గించడంలో ఇది చాలా ఉపయోగపడుతుంది. యోగా అనేది కేవలం శరీరానికి మాత్రమే కాదు.. మనసుకు కూడా శాంతిని ఇవ్వగల శక్తివంతమైన సాధన. ఇది భారతదేశంలో ప్రాచీనకాలం నుంచి ఉన్న ప్రత్యేకమైన పద్ధతి. కొన్ని సంవత్సరాల క్రితం ఐక్యరాజ్యసమితి యోగాకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు ఇచ్చింది. యోగా చేసేటప్పుడు మన శరీరంలోని ఒత్తిడి తగ్గుతుంది అని శాస్త్రవేత్తలూ చెప్పారు. యోగా ద్వారా ప్రాణాయామం, ధ్యానం వంటి విధానాలు మనకు మనశ్శాంతిని అందిస్తాయి. ప్రతి రోజు కొద్దిసేపు వాకింగ్ చేయడం అలవాటు చేసుకుంటే శరీర బరువు తగ్గించడం సులభంగా చేయవచ్చు. నడక వలన శరీరంలో పేరుకుపోయిన అదనపు కేలరీలు త్వరగా ఖర్చవుతాయి. అలాగే నడకతో మెటాబాలిజం మెరుగవుతుంది. అంటే మనం తిన్న ఆహారం బాగా జీర్ణమవుతుంది. నడక వల్ల షుగర్, బీపీ, గుండె సంబంధిత సమస్యలను కూడా కంట్రోల్ చేయడం సులభమవుతుంది. యోగాసనాలు శరీరాన్ని నిశ్చలంగా ఉంచడమే కాదు.. లోపల ఉండే శరీర వ్యవస్థలను సరిగ్గా పనిచేయించడంలో కూడా సహాయపడతాయి. యోగా చేసే వాళ్లు బాగా నిద్రపోతారు, ఒత్తిడి తగ్గుతుంది, మనసు ప్రశాంతంగా ఉంటుంది. దీర్ఘకాలంగా చేస్తే యోగాతో జీవనశైలి మారుతుంది. మనశ్శాంతి పెరుగుతుంది, ఆరోగ్యం బాగుంటుంది, మనసు స్థిరంగా మారుతుంది. వాకింగ్ ప్రతి ఒక్కరూ ఏ వయసులో ఉన్నా సులభంగా చేయగలిగే సాధారణ వ్యాయామం. ఇది శరీరానికి ఎక్కువ శ్రమ లేకుండా మంచి ప్రయోజనాలను ఇస్తుంది. యోగాను చేయాలంటే కొంత శిక్షణ అవసరం అయినా.. ఎవరు కావాలన్నా అభ్యాసం చేయవచ్చు. ప్రత్యేకంగా మనశ్శాంతిని కోరేవారు యోగా చేయడం మంచిది. ప్రతిరోజూ కొంతసేపు నడక, కొంతసేపు యోగా చేస్తే శరీరానికి, మనసుకు పూర్తి ఆరోగ్యం లభిస్తుంది. వాకింగ్, యోగా రెండూ మన ఆరోగ్యాన్ని కాపాడే అద్భుత మార్గాలు. నడక శరీరాన్ని చురుకుగా ఉంచితే.. యోగా మనస్సును ప్రశాంతంగా ఉంచుతుంది.

# నిర్దేశించిన విధంగానే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలి-కలెక్టర్ ఇలా త్రిపాఠి



**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):-** ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు, రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన విధంగానే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు.. గురువారం ఆమె మండలంలోని, కొట్టాల గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు.. కాగా కొట్టాల గ్రామానికి ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద 55 ఇండ్లు మంజూరు అయ్యాయని, ఇప్పటి వరకు 18 ఇండ్లకు సంబంధించి బేస్మెంట్ల వరకు పూర్తయ్యాయి. ఇందులో 10 మందికి బేస్మెంట్ ల బిల్లులు కూడా చెల్లింపులు చేసినట్లు, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్ జిల్లా కలెక్టర్ కు తెలియజేశారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇందిరమ్మ గృహ లబ్ధిదారులలో దివ్యాంగుడైన మేదరి రాములతో ఆమె మాట్లాడారు.. 10 సంవత్సరాల నుండి తాను గుడిసెలో ఉన్నానని, ఇప్పుడు ఇందిరమ్మ ఇల్లు వచ్చిందని, ఇందిరమ్మ ఇల్లు రావడం పట్ల తనకు సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు.. లబ్ధిదారులు ఆర్భాటాలకు వెళ్లి నిర్దేశించిన కొలతల కంటే ఎక్కువగా ఇంటి నిర్మాణం చేపట్టినట్లయితే, నిర్మాణ వ్యయం పెరిగిపోతుందని, అందువల్ల నిర్దేశించిన విధంగానే ఇండ్లు నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ లబ్ధిదారులకు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మర్రిగూడ మండల కేంద్రంలోని, పాఠశాలలో భవిత కేంద్రాన్ని తనిఖీ చేశారు.. భవిత కేంద్రంలో చేపట్టిన నిర్మాణ పనులను పరిశీలించారు. రైలింగ్, ర్యాంపు, టాయిలెట్స్, ఆక్టివిటీ రూమ్ అన్నింటిని పరిశీలించి త్వరితగతిన పనులు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. భవిత కేంద్రంలో అన్ని సౌకర్యాలు ఉండేలా చూసుకోవాలని, ముఖ్యంగా టాయిలెట్స్, ర్యాంపు, రైలింగ్ పకడ్బందీగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఆర్డిఓ రమణారెడ్డి, మర్రిగూడ తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపిడివో మునయ్య, ఎంపివో రవి కుమార్, డిప్యూటీ తహసీల్దార్ చంద్రశేఖర్, ఆర్ఐ పాండురంగారెడ్డి, పంచాయతీ సెక్రటరీ సయ్యద్ మియా, నాయకులు మేతరి యాదయ్య, ఇతర అధికారులు, తదితరులు ఉన్నారు.

# గురుకులాల్లో వెట్టిచాకిరి.. ఇదేనా సామాజిక న్యాయం?

## అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసిన యుపిఎఫ్ నాయకులు

## రెసిడెన్షియల్ విద్యా వ్యవస్థను దిగజార్చిన కాంగ్రెస్ ప్రభుత్వంపై ఘాటు విమర్శలు



**క్రైమ్ మిర్రర్, హైదరాబాద్:** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గురుకుల విద్యా వ్యవస్థ పూర్తిగా కూలిపోతోందని, విద్యార్థులతో బాత్రూంలు కడిగించడం వంటి పనులు చేయిస్తున్నారనే ఆరోపణలపై యుపిఎఫ్ నాయకులు ఘాటుగా స్పందించారు. గురువారం యుపిఎఫ్ కోకన్వీనర్ బొల్లా శివశంకర్ నేతృత్వంలో ఉన్న నాయకులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. బిక్నూర్ రెసిడెన్షియల్ స్కూల్లో అధికారుల వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేసిన శివశంకర్, "విద్యార్థులు పోస్ కల్చర్ నుంచి వచ్చారా అని అడగడం, బాత్రూంలు శుభ్రం చేసుకోమని చెప్పడం దారుణం. ఇది డిగ్నిటీ ఆఫ్ లేబర్ కాదూ, వెట్టిచాకిరి చేయించడమే" అని విమర్శించారు. వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన రెసిడెన్షియల్ విద్యా కార్యదర్శిని వెంటనే విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. తొలగించిన శానిటేషన్ సిబ్బందిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలి, విద్యార్థుల మృతులపై విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థి కన్వీనర్ డా. ఎల్చాల దత్తాత్రేయ మాట్లాడుతూ, "బ్లాక్ బోర్డ్ తుడవడం ఒకటి, బాత్రూం కడగడం మరోటి. ఈ రెండింటిని ఒకటేలా చూస్తున్నారు? ఇది విద్యార్థుల మనోభావాలను దెబ్బతీసే ప్రక్రియ" అని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంబీసీ కులాల అధ్యక్షుడు నరహరి మాట్లాడుతూ, "రాష్ట్రంలో బీసీ వర్గాల మధ్య చిచ్చుపెట్టి ఆంధ్రా బీసీలను కలపాలని కుట్ర జరుగుతోంది. ఇది కొనసాగితే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తాం" అని హెచ్చరించారు. సల్వాచారి మాట్లాడుతూ, "విద్యార్థులు మనుషుల్లా కనపడకుండా, వారి సామాజిక స్థితిని ఆధారంగా చేసుకుని కుల వివక్ష చూపడం మానవత్వాన్ని తాకట్టు పెట్టడమే" అన్నారు. ఈ కార్యక్రమంలో యుపిఎఫ్ నాయకులు గోపు సదానందం, ఆలకుంట్ల హరి, పెద్దాపురం కుమారస్వామి, ఎత్తరి మారన్న, స్వామి, రమేష్ కురుమ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలు తెరవక ముందే ప్రతి పాఠశాలలో పాఠ్యపుస్తకాలు

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: పాఠశాలలు పునర్ ప్రారంభించక ముందే ప్రతి పాఠశాలకు పాఠ్యపుస్తకాలు రావడం సంతోషించదగ్గ విషయమని ఆయా పాఠశాలలో ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. వికారాబాద్ జిల్లా మండలం లోని విద్యా వనరుల కేంద్రం లో గురువారం వివిధ పాఠశాలల ప్రభుత్వ ఉపాధ్యాయులు పాఠ్య పుస్తకాలను పాఠశాలలకు చేరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల యొక్క భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఈ విద్యా సంవత్సరం పాఠశాలకు ముందుగానే పాఠ్యం పుస్తకాలు పంపించినందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి విద్యాశాఖ మంత్రి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు తుప్పలు ఆనంద్ కుమార్, సి ఆర్ పి గంగ్యా నాయక్, మైపాల్, రమేష్, ఉపాధ్యాయులు అలవేలు, సంతోష్ బాలకృష్ణ రాములు తదితరులు పాల్గొన్నారు




# రోడ్డు నిర్మాణ పనుల్లో ఎలాంటి రాజీ పడకుండా సకాలంలో పనులు పూర్తి చేయాలి

**సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్**



కూకట్ పల్లి, మే 29 (క్రైమ్ మిర్రర్) : రోడ్డు నిర్మాణ పనుల్లో ఎలాంటి రాజీ పడకుండా సకాలంలో పనులు పూర్తి చేయాలని అల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ కాలనీలో పదిహేను లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఎఇ శ్రావణి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీ లో కొన్ని ఇండ్లు తక్కువ ఎత్తులో ఉండడంతో రోడ్డు నిర్మిస్తే ఎత్తు పెరిగి వర్షాకాలంలో ఇబ్బంది అవ్వుతుందని కాలనీ వాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ వరద నీరు ఇండ్లలోకి చేరకుండా తగు జాగ్రత్తలు తీసుకుని సీసీ రోడ్డు నిర్మించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, మల్లేష్, ముజీబ్, ఫారూఖ్, ఖలీమ్, రాజుగౌడ్, శ్రీను, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను ఆకస్మికంగా తనికి చేసిన కలెక్టర్ ఇలా త్రిపాఠి



క్రైమ్ మిర్రర్ చండూరు : నల్లగొండ జిల్లా చండూరు మండలంలో పైలెట్ ప్రాజెక్ట్ గ ఎంపికైన (దుబ్బగూడెం) ఉడుతలపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను గురువారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మికంగా తనిఖీ చేశారు. 400 చదరపు అడుగుల నుండి 600 చదరపు అడుగుల లోపు ఇంటి నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. ఇల్లు మంజూరై ఇప్పటి వరకు ప్రారంభించని వారు వెంటనే ఇంటి నిర్మాణ పనులు ప్రారంభం అయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ రాజ్ కుమార్, చండూరు ఆర్డీవో రమణారెడ్డి, ఎమ్మార్వో కిరణ్మయి, ఎంపీడీవో యాదగిరి గారు , ఎంపీవో మాధవరెడ్డి, హౌసింగ్ ఏఈ ఈశ్వర్ ,చండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కోరిమి ఓంకారం ,మార్కెట్ కమిటీ డైరక్టర్ భూతరాజ ఆంజనేయులు, పంచాయితీ కార్యదర్శి శంకర్ తదితరులు పాల్గొన్నారు.




# మానసిక ప్రశాంతతను యోగాతో జయించవచ్చు



**సంస్థాన్ నారాయణపుర్, మే 29(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండల కేంద్రంలో 11వ ప్రపంచ యోగ దినోత్సవాల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నటువంటి అవగాహన కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు "యోగ సమావేశం" కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ "యోగ సమావేశం" కార్యక్రమంలో ప్రభుత్వ ఆయుర్వేదిక్ డిస్పెన్సరీ నారాయణపుర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆవుట కవిత పాల్గొని యోగా సమావేశ కార్యక్రమాన్ని యోగ ఇన్స్పెక్టర్లు సిలివేరి సైదులు సరిత ఆర్కే నాయుడు తో కలసి నిర్వహించడం జరిగినది. యోగ యొక్క ప్రాముఖ్యతను ఉపయోగాలను అక్కడ ఉన్నటువంటి చిన్నారులకు వివరించడం జరిగింది. ప్రతి ఒక్కరూ యోగాను జీవితంలో భాగం చేసుకోవాలని ఉదయం యోగ ఆసనాలు,ప్రాణాయామాలు చేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని చక్కటి శరీర ఆకృతిని సంపాదించుకోవాలని మానసిక ప్రశాంతతను, ఒత్తిడిను యోగాతో జయించవచ్చని నిరూపితమైందని ప్రతి ఒక్కరూ యోగ ఉపయోగించుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేదిక్ వైద్యశాల డిస్పెన్సరీ నారాయణపుర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆవుట కవిత, యోగ ఇన్స్పెక్టర్లు సిలువేరు సైదులు, సరిత,ఆర్కే నాయుడు, ఆశా వర్కర్లు,పారిజాత,సుమలత, క్రాఫ్ట్ టీచర్ శివరంజని, శ్రావణ్, గణేష్,మురళి,సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ కోదండరా స్వామి కళ్యాణ మహోత్సవం





**చిట్యాల క్రైమ్ మిర్రర్ :** చిట్యాల మండలం నేరడ గ్రామంలో 20వ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా అంగరంగ వైభవంగా శ్రీ కోదండరా స్వామి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు సీతారామ కళ్యాణం మహోత్సవానికి గ్రామస్తులంతా వచ్చి స్వామివారి కల్యాణాన్ని తిలకించి ఆ భగవంతుడి కృపకు పాత్రులయ్యారు ఈ కార్యక్రమంలో నేరడ గ్రామస్తులు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

# ఘనంగా ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ దంపతుల వివాహా మహోత్సవ వేడుకలు

## దంపతులకు పలువురి నేతల శుభాకాంక్షలు

**కూకట్ పల్లి, మే 29 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, సతీమణి శ్యామలాదేవి ఆదర్శ దంపతుల 40 సంవత్సర వివాహ వార్షికోత్సవం సందర్భముగా సంజీవరెడ్డి ఆధ్వర్యంలో రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి, శివసాగర్, చంద్రమౌళి, సాగర్, సంపత్, లక్ష్మి నరసయ్య, శ్రీనివాస్ రెడ్డి, మల్లయ్య, చంద్రమౌళి తదితరులు ఎమ్మెల్యే దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ నేపథ్యంలో సంజీవరెడ్డి, పురంధర్ రెడ్డి ఆదర్శ దంపతులకు అష్ట ఐశ్వర్యాలతో ఆరోగ్యాలతో నిండు నూరేళ్లు ఆరోగ్యంగా చిరునవ్వుతో ఉండాలని మనస్పూర్తిగా కోరారు.



# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

- పురుగుల మందుల రసీదులను పంట కాలం పూర్తి అయ్యేవరకు భద్రపరుచుకోవాలి
- ప్రతి రైతు భూసార పరీక్ష చేసుకోవాలి
- భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా మాత్రమే ఎరువులు వాడాలి
- కాండం తొలిచే పురుగు  నియంత్రణకు లింగాకర్షక బుట్టలు పెట్టాలి
- ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం రాష్ట్ర వేత్తలు డాక్టర్ ఎం సుజాత, డాక్టర్ వాణిశ్రీ
- మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు





చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం, స్వాములవారి లింగోటం గ్రామంలోని గ్రామపంచాయతీ వద్ద మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు అధ్యక్షతన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం రాష్ట్ర వేత్తలు డాక్టర్ ఎం సుజాత డాక్టర్ వాణిశ్రీ లు హాజరై మాట్లాడుతూ... వ్యవసాయ%శీ%లో చేపట్టవలసిన సస్యరక్షణ చర్యల గురించి తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు ఆర్జించే పద్ధతులు, తక్కువ యూరియా వాడి  సాగు ఖర్చు తగ్గించుట, అవసరం మేరకు రసాయనాలను వినియోగించడం వాటి గురించి రైతులకు వివరించారు. ఎరువులు, పురుగుల మందులు కొన్నపుడు వాటి రసీదులను పంట కాలం పూర్తి అయ్యేవరకు రైతులు భద్రపరుచుకోవాలని సూచించారు. సాగునీటిని ఆదా చేసే మార్గాలను, పంట మార్పిడి, చెట్లను పెంచుట, వరి, పత్తి, కంది పంటలలో తీసుకోవలసిన సస్య రక్షణ గురించి, మేలైన విత్తన వంగడాల గురించి, భూసారా పరీక్షల ప్రాముఖ్యత గురించి వివరించారు. వరి కొయ్యలను తగులబెట్టకుండా భూమిలో కలియ దున్నలాని, మండలంలో జీలుగా సబ్సిడీ పై అందుబాటులో ఉన్నదని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి రైతు భూసార పరీక్ష చేసుకోవాలని, భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా మాత్రమే ఎరువులు వాడాలి అన్నారు. ముఖ్యంగా వరి లో సుడిదోమ నివారణకు కాలి బాటలు తీయడం, కాండం తొలిచే పురుగు  నియంత్రణకు లింగాకర్షక బుట్టలు పెట్టడం, నాటిన 15 రోజుల లోపు గుళికలు వేసుకోవటం, పత్తి లో రసం పీల్చే పురుగు ల నివారణకు కాండం పూత పద్ధతి వంటి సస్యరక్షణ చర్యలు చెపట్టాలని  తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు, రైతు నమోదు కొరకు ఏ ఇ వో (వ్యవసాయ విస్తరణ అధికారి) లను సంప్రదించి త్వరగా పూర్తి చేయాలన్నారు. పచ్చి రొట్ట ఎరువైన జీలుగ విత్తనాలు సబ్సిడీ పై అందుబాటులో ఉన్నాయని వాటిని వేసుకొని భూసారాన్ని పెంచు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారి ఎమ్ శంకరయ్య, ఉద్యాన శాఖ ఎఫ్ ఓ హరీష్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ అంజయ్య, రైతులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో భారీ కార్డన్ సెర్చ్.. వాహనాలు, మద్యం బాటిళ్లు స్వాధీనం

- ప్రజల భద్రత కోసమే తనిఖీలు
- ఎస్పీ శరత్ చంద్ర పవార్
- 98 బైకులు, 16 ఆటోలు, 220 మద్యం బాటిళ్లు స్వాధీనం
- గంజా టెస్టులో 8 మంది సేవించినట్లు నిర్ధారణ
- ఇంటింటి తనిఖీలు, ఆధార్ కార్డుల పరిశీలన
- అసాంఘిక శక్తులకు అడ్డుకట్ట వేయడమే లక్ష్యం
- ప్రజలు అనుమానితుల సమాచారం ఇవ్వాలని పోలీసుల విజ్ఞప్తి





మిర్యాలగూడ, క్రైమ్ మిర్రర్ మే 29: ప్రజల భద్రత, రక్షణ, సంక్షేమం కోసమే కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నామని నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. గురువారం తెల్లవారుజామున మిర్యాలగూడ పట్టణంలోని ప్రకాశ్‌నగర్‌లో ఈ సెర్చ్ ఆపరేషన్‌ను ఆయన స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ డీఎస్పీ కె. రాజశేఖరరాజు నేతృత్వంలో 280 మంది పోలీసు సిబ్బంది బృందాలుగా ఏర్పడి తనిఖీలు నిర్వహించారు. ఇందులో ఏడుగురు ఇన్స్పెక్టర్లు, 27 మంది ఎస్‌ఐలు, 246 మంది ఇతర సిబ్బంది పాల్గొన్నారు. కాలనీలోని నాలుగు దిశల నుంచీ అష్టదిగ్బంధనం చేసిన అనంతరం ఇంటింటికీ వెళ్లి ఆధార్ కార్డులు, నివాస వివరాలు పరిశీలించారు. అద్దెకు ఉంటున్నవారి సమాచారం సేకరించారు. వాహనాల పత్రాలు కూడా సుదీర్ఘంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో మొత్తం 98 మోటార్ సైకిళ్లు, 16 ఆటో రిక్షాలు, మూడు కార్లు, ఒక ట్రాక్టర్, 220 మద్యం బాటిళ్లు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కార్డన్ సెర్చ్ అనంతరం విలేకరుల సమావేశంలో ఎస్పీ పవార్ మాట్లాడారు. సైబర్ నేరాలు, గంజాయి, మాదక ద్రవ్యాలు, దొంగతనాలు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడమే ఈ తనిఖీల ఉద్దేశమని ఎస్పీ పేర్కొన్నారు. యువత గంజాయి, మద్యం, గుట్కా వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. కార్డన్ సెర్చ్‌లో భాగంగా 50 మందికి గంజా టెస్ట్ నిర్వహించగా, 8 మందికి నెగెటివ్ కాకపోవడం నిర్ధారణ అయిందని, వారిని విచారిస్తున్నామని తెలిపారు. ఈ వ్యక్తులు గంజా ఎక్కడి నుంచి కొనుగోలు చేశారన్న దానిపై విచారణ కొనసాగుతోందన్నారు. ఫింగర్ ప్రింట్ డివైస్ ద్వారా పాత నేరస్తుల గుర్తింపు కూడా చేపట్టినట్లు తెలిపారు. కాలనీల్లో అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తుల గురించి వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ వన్, టూ టౌన్, రూరల్, నాగార్జునసాగర్, హాలియా ప్రాంతాల ఇన్‌స్పెక్టర్లు మోతిరాం, సోమనర్సయ్య, పిఎన్‌డీ ప్రసాద్, కె. శ్రీనునాయక్, ఎస్‌ఐలు, డాగ్ స్క్వాడ్ పాల్గొన్నారు.



## చిన్నారులను ఆశీర్వదించిన డిసిసి ఉపాధ్యక్షులు భీంరెడ్డి

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని పుట్టపహడ్ గ్రామంలోని గురుకృప ఫంక్షన్ హాల్లో గురువారం కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు హరినాథ్ రెడ్డి గారి కుమార్తెల నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బొలుసుని భీంరెడ్డి నాయకులతో కలిసి పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు పెంటమీది వెంకటయ్య, కో ఆప్షన్ మాజీ సభ్యులు జలీల్ భాయ్, రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చాకలి వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆంజనేయులు, నర్సింలు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భరత్ కుమార్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు కొర్దూటి భాను, బొమ్మిరెడ్డిపల్లి నల్లమల్ల మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు సొంతింటి కళ నెరవేర్చిన ప్రభుత్వం

### ఇళ్ల పట్టాలను అందచేసిన మున్సిపాలిటీ అధ్యక్షులు బోద పాండు రంగారెడ్డి,అధికారులు

**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలో రావిర్యాలలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను పంపిణీచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం తలపెట్టిన ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కళ నెరవేర్చి సొంత గూటికి చేర్చాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. పార్టీలకు అతీతంగా ఏ పార్టీ వారైనా అర్హులు అయినా ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను అందిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపాలిటీ అధ్యక్షులు బోద పాండు రంగారెడ్డి,గోణెమోని బాల్ రాజ్,తొడేటి గోవర్ధనరెడ్డి ,వార్డ్ అధికారి మనోహర్,అశోక్,హేమలత లబ్ధిదారు పార్లకుల్ల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.





## శ్రీరామ్ నగర్ లో మంచినీటి సరఫరాపై పరిశీలన : బిఆర్ఎస్ నాయకులు కొంపల్లి జగదీష్ నేత

గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ): మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీలో గురువారం జలమండలి లైన్‌మెన్ రాజు, బీఆర్ఎస్ డివిజన్ సీనియర్ నాయకుడు కొంపల్లి జగదీష్ నేత ఇంటింటికీ వెళ్లి మంచినీటి సరఫరాను పరిశీలించారు. స్థానికులు మంచినీరు కలుషితంగా వస్తోందని ఫిర్యాదు చేయడంతో అధికారులు స్పందించారు. ఈ సందర్భంగా కొంపల్లి జగదీష్ మాట్లాడుతూ...నీటి నమూనాలను సేకరించి పరీక్షించామని తెలిపారు. స్థానికుల ఫిర్యాదుపై తక్షణమే స్పందించిన జలమండలి, బీఆర్ఎస్ నాయకులు సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

## రైతులు పార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి



**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** రైతులు పంట మార్పిడి చేయడం ద్వారా భూమి సారవంతం అవుతుందని ఏఈఓ మాధగొని నరసింహ గౌడ్  అన్నారు. .మండలములోని పులిపలుపుల రైతు వేదికలో పంట మార్పిడి విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. పత్తి విత్తనాలు కొనేముందు బిల్లులు కచ్చితంగా తీసుకోవాలన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు అని అన్నారు..రైతులు కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన పార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి అని సూచించారు. రైతులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన నేతలు



మునుగోడు క్రైమ్ మిర్రర్: మునుగోడు మండలంలోని సింగారం గ్రామానికి చెందిన కుంభం దయాకర్ రెడ్డి- వాణి దంపతుల కుమారుడు కుమార్తెల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం స్థానిక మండల కేంద్రంలోని స్థానిక పి.ఆర్.ఆర్ గార్డెన్ లో గురువారం వైభవంగా జరిగింది. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. వివిధ గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు. పానుగంటి విజయ్,బూడిద మల్లికార్జున్ , జాజుల ప్రభాకర్,వీరమల్ల కార్తీక్,వీరమల్ల విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులు పరిశీలించిన ఇన్చార్జ్ ఎంపీడీవో విజయభాస్కర్

మునుగోడు క్రైమ్ మిర్రర్ : మునుగోడు మండలములోని రత్తిపల్లి గ్రామములో జరుగుతున్న పారిశుద్ధ్య పనులు ఇంచార్జీ ఎంపిడిఓ విజయభాస్కర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామంలో ప్రతి వీధి కలియతిరుగుతూ చెత్త వేస్తున ప్రదేశాలను,మురుగు నీరు వస్తున్న ప్రదేశాలను గుర్తించారు. ప్రజలు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మాజీ సర్పంచ్ మాధగొని రాజేష్ గౌడ్,పిల్డ్ అసిస్టెంట్ ఈధ సుదర్శన్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# మునుగోడు ప్రాంతం పోరాటాలకు పురిటిగడ్డ

## ప్రజలు సమరశీల పోరాటాలకు సన్నద్ధం కావాలి

## నల్లగొండ జిల్లా భారతదేశంలో ప్రసిద్ధి గాంచింది

## సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి





ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం : మునుగోడు క్రైమ్ మిర్రర్ లి: మునుగోడు మండల పరిధిలోని సింగారం గ్రామంలో సిపిఐ 15వ మండల మహాసభ మండల కార్యవర్గ సభ్యులు, సింగారం గ్రామ మాజి సర్పంచ్ ఉప్పునూతల రమేష్ అధ్యక్షతన జరిగినది..గ్రామంలో ఎర్రజెండా తోరణాలు, జెండాలతో రెపరెపలాడాయి.ప్రజా నాట్యమండలి కళాకారులు సభ ప్రాంగణంలో ఆటా పాటలతో ఉర్రూతలూగించారు. సిపిఐ జాతీయ సమితి సభ్యులు,మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి,సిపిఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి ,ఎమ్మెల్సీ నెల్లికంటీ సత్యం,లు పాల్గొని అమరవీరులకు నివాళు లర్పించి ,జెండాను ఆవిష్కరించారు..పల్లా వెంకటరెడ్డి మాట్లాడుతూ.. సిపిఐ 100 సంవత్సరాల కాలంలో నల్లగొండ జిల్లాలో రావి నారాయణరెడ్డి సాకలి ఐలమ్మ అనేకమంది అసమాన త్యాగాలు చేశారన్నారు.. నల్లగొండ జిల్లా అనగానే ఎర్ర జెండా కేంద్రంగా నల్లగొండ జిల్లా ప్రసిద్ధి గాంచింది అన్నారు..స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించాలని అన్నారు..ఎమ్మెల్సీ నెల్లికంటీ సత్యం మాట్లాడుతూ అసమాన త్యాగాలతో ముందుకు ఏళ్తున్న పార్టీ సీపీఐ అన్నారు..దేశంలో మొత్తం రైతన్నలకు ,ప్రజలకు నాయకత్వం వహిస్తున్నాం,లక్షలాది మంది కార్యకర్తలు వున్న పార్టీ కమ్యూనిస్టు పార్టీ అన్నారు..పార్టీ ఆశయ సాధనకోసం ముందుకు పోదాం అన్నారు.కేంద్రం ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్నాయనీ..బీజేపీ ప్రభుత్వం కేవలం రైతులకు వ్యతిరేకం,బీజేపీ అధికారంలోకి వచ్చిన తరవాత దళితుల మీద,జర్నలిస్టుల మీద ,ప్రజల మీద దాడులు చేస్తున్నాయనీ మండిపడ్డారు. మత విద్వేషాలతో రెచ్చగొడుతున్నాయి.ప్రజలు సమరశీల పోరాటాలకు సన్నద్ధం కావాలన్నారు...ప్రతి తెలంగాణ ఉద్యమములో కమ్యూనిస్టులు పోరాటం చేయడం జరిగింది అని గుర్తుకు తెచ్చారు.మునుగోడు మండలములో ఏపార్టీ కి లేనటువంటి చరిత్ర మన పార్టీకి ఉందనీ,బలమయిన శక్తి ఉందన్నారు..కమ్యూనిస్టులు గెలిస్తే ప్రజల పక్షాన నిలబడతారూ,గెలిపించుకోవడం కోసం కృషి చేయాలన్నారు..ఈ కార్యక్రమములో,ప్రజా నాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కురుమిద్ది శ్రీనివాసులు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి గురిజ రామచంద్రం,జిల్లా కౌన్సిల్ సభ్యులు సురిగి చలపతి,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి, బోలుగూరి నరసింహ, సీపీఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, గాలయ్యానాయకులు తీర్పాటి వెంకటేశ్వర్లు,గోస్కొండ లింగయ్య, దుబ్బ వెంకన్న, ఎండి జానీ ఈదులకంటి కైలాస్, బెల్లం శివయ్య,బండారి శంకర్,ప్రజానాట్యమండలి, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# రికార్డు స్థాయిలో రైతులకు కనీస మద్దతు ధరను పెంచిన నరేంద్ర మోడీ

## వ్యవసాయ క్షేత్రంలో నరేంద్ర మోడీకి పాలాభిషేకం చేసిన కిసాన్ మోర్చా నాయకులు



**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** రైతులకు14 రకాల పంటలకు కనీస మద్దతు ధరను రికార్డు స్థాయిలో పెంచిన నరేంద్ర మోడీ రైతుల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోతారని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి అన్నారు. మహేశ్వరం మండలం అమీర్పేట్ అటల్ జీ వ్యవసాయ క్షేత్రంలో బిజెపి కిసాన్ మోర్చా నాయకులు రైతులతో కలసి 14 రకాల పంటలకు నిన్న క్యాబినెట్ సమావేశంలో కనీస మద్దతు ధరను గణనీయంగా పెంచినందుకు ప్రధానమంత్రి మోడీ కి అభినందనలు తెలియజేస్తూ నరేంద్ర మోడీ చిత్రపటానికి రైతులతో కలిసి వ్యవసాయ క్షేత్రంలో పాలాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్నరూ. ఈ సందర్భంగా మాట్లాడుతూ ..2014లో నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా బాధ్యతలు తీసుకున్న నాటి నుండి నేటి వరకు దఫాల వారీగా కనీస మద్దతు ధరను రికార్డ్ స్థాయిలో పెంచిన ఘనత నరేంద్ర మోడీ ప్రభుత్వానిధి అని ఆయన అన్నారు.భారతదేశ అభివృద్ధి వ్యవసాయ అభివృద్ధిపై ఆధారపడి ఉన్నదని నరేంద్ర మోడీ విశ్వసిస్తున్నారని రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని ఆలోచనతోనే రైతాంగానికి అన్ని రకాలుగా అండగా నిలుస్తున్న ప్రభుత్వం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వమని శ్రీధర్ రెడ్డి అన్నారు రసాయన ఎరువుల ధరలు అంతర్జాతీయ మార్కెట్లో విపరీతంగా పెరిగినప్పటికీ పాత ధరలకే రసాయన ధరలను అందించడంతోపాటు వ్యవసాయ రంగంలో నూతన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానము నూతన వంగడాల ఆవిష్కరణ దిశగా ప్రగతి పథంలో వ్యవసాయాన్ని తీసుకువెళ్లే ప్రయత్నం నరేంద్ర మోడీ చేస్తున్నారని శ్రీధర్ రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రధానంగా తెలంగాణలో వరి,ప్రత్తి వంటి పంటలు ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేస్తున్నారని వారికి మద్దతు ధరల పెంపు తీపి వార్తగా శ్రీధర్ రెడ్డి అభివర్ణించారు పత్తికి క్వింటాలకు 589 రూపాయలను వడ్లకు క్వింటాలకు 69 రూపాయలు జొన్నలకి క్వింటాలకు 328 రూపాయలు వేరుశనగ క్వింటాలుకు480 రూపాయలు మొక్కజొన్న క్వింటాలకు175 రూపాయలు ఇలా 14 రకాల పంటలకు గణనీయంగా పెంచుతూ నిర్ణయం తీసుకోవడం శుభదాయకమన్నారు .రాష్ట్ర ప్రభుత్వం కూడా శాసనసభ ఎన్నికల సమయంలో అన్ని రకాల పంటలకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని ప్రకటించి మాట తప్పడం విచారకరమని రాష్ట్ర ప్రభుత్వం కూడా రైతులకు అండగా నిలబడాలని శ్రీధర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు పాండిచ్చేరి కిసాన్ మోర్చా ఇంచార్జ్ పాపయ్య గౌడ్ 14 రకాల పంటలకు కనీస మద్దతు ధరను రికార్డు స్థాయిలో పెంచిన నరేంద్ర మోడీ రైతుల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోతారని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి అన్నారు రంగారెడ్డి రూరల్ జిల్లా మహేశ్వరం మండలం అమీర్పేట్ అటల్ జీ వ్యవసాయ క్షేత్రంలో బిజెపి కిసాన్ మోర్చా నాయకులు రైతులతో కలసి 14 రకాల పంటలకు నిన్న క్యాబినెట్ సమావేశంలో కనీస మద్దతు ధరను గణనీయంగా పెంచినందుకు ప్రధానమంత్రి మోడీ కి అభినందనలు తెలియజేస్తూ నరేంద్ర మోడీ చిత్రపటానికి రైతులతో కలిసి వ్యవసాయ క్షేత్రంలో పాలాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మీడియాతో మాట్లాడుతూ 2014లో నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా బాధ్యతలు తీసుకున్న నాటి నుండి నేటి వరకు దఫాల వారీగా కనీస మద్దతు ధరను రికార్డ్ స్థాయిలో పెంచిన ఘనత నరేంద్ర మోడీ ప్రభుత్వానిధి అని ఆయన అన్నారు . భారతదేశ అభివృద్ధి వ్యవసాయ అభివృద్ధిపై ఆధారపడి ఉన్నదని నరేంద్ర మోడీ విశ్వసిస్తున్నారని రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని ఆలోచనతోనే రైతాంగానికి అన్ని రకాలుగా అండగా నిలుస్తున్న ప్రభుత్వం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వమని శ్రీధర్ రెడ్డి అన్నారు రసాయన ఎరువుల ధరలు అంతర్జాతీయ మార్కెట్లో విపరీతంగా పెరిగినప్పటికీ పాత ధరలకే రసాయన ధరలను అందించడంతోపాటు వ్యవసాయ రంగంలో నూతన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానము నూతన వంగడాల ఆవిష్కరణ దిశగా ప్రగతి పథంలో వ్యవసాయాన్ని తీసుకువెళ్లే ప్రయత్నం నరేంద్ర మోడీ చేస్తున్నారని శ్రీధర్ రెడ్డి వ్యాఖ్యానించారు.ప్రధానంగా తెలంగాణలో వరి ప్రత్తి వంటి పంటలు ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేస్తున్నారని వారికి మద్దతు ధరల పెంపు తీపి వార్తగా శ్రీధర్ రెడ్డి అభివర్ణించారు.ప్రత్తి కి క్వింటాలకు 589 రూపాయలను వడ్లకు క్వింటాలకు 69 రూపాయలు జొన్నలకి క్వింటాలకు 328 రూపాయలు వేరుశనగ క్వింటాలుకు480 రూపాయలు మొక్కజొన్న క్వింటాలకు175 రూపాయలు ఇలా 14 రకాల పంటలకు గణనీయంగా పెంచుతూ నిర్ణయం తీసుకోవడం శుభదాయకమన్నారు . రాష్ట్ర ప్రభుత్వం కూడా శాసనసభ ఎన్నికల సమయంలో అన్ని రకాల పంటలకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని ప్రకటించి మాట తప్పడం విచారకరమని రాష్ట్ర ప్రభుత్వం కూడా రైతులకు అండగా నిలబడాలని శ్రీధర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు పాండిచ్చేరి కిసాన్ మోర్చా ఇంచార్జ్ పాపన్న గౌడ్ మాజీ బీజేపీ జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజయ్య యాదవ్ అటల్ బిహారీ వాజ్పేయి వ్యవసాయ క్షేత్ర నిర్వాహకులు, హరిబాబు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దే సుదర్శన్ రెడ్డి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు జక్కా రవీందర్ రెడ్డి బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యదర్శి నిరంజన్ బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్ యాదవ్ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కాసాని వెంకటేష్ గౌడ్ గుంత లక్ష్మయ్య బిజెపి మండల అధ్యక్షుడు యాదేశ్ పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



# గ్రామ బొడ్రాయి (నాభి శిల) తృతీయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నార.

### ఇందుర్తి మేటి చందాపురంలో అంగరంగ వైభవంగా ఉత్సవాలు

క్రైమ్ మిర్రర్, మర్రిగూడ : ఇందుర్తి మేటిచందాపురం గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ గ్రామ బొడ్రాయి (నాభి శిల) తృతీయ వార్షికోత్సవం నేడు వైభవంగా ప్రారంభం కానుంది. గ్రామస్థుల సహకారంతో రెండు రోజుల పాటు జరిగే ఈ మహోత్సవం మంగళతోరణాలతో, మంగళ వాయిద్యాల మధ్య ఉత్సాహంగా మొదలవుతుంది. శుక్రవారం ఉదయం గణపతి పూజతో ప్రారంభమైన కార్యక్రమంలో పుణ్యావచనము, రక్షాబంధనము, మండపారాధన వంటి శాస్త్రోక్త పూజలు జరుగుతాయి. గ్రామ దేవత అయిన బొడ్రాయి నాభి శిలకు అభిషేకాలను పురోహితులు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు .చండీ గణపతి సామూహిక హెూమాలు, 21 కిలోల అన్నంతో బలి ప్రధానం, మహాపూర్ణాహుతి, కలశ సంప్రోక్షణ తదితర పవిత్ర కార్యక్రమాలు కూడా ఈ సందర్భంగా చేపట్టనున్నామని వివరించారు. ఈ ఉత్సవ కార్యక్రమాన్ని బ్రహ్మశ్రీ మహంకాళి వెంకటరమణ శర్మ మరియు శక్తి పూజారి ఏర్పుల యాదయ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. గ్రామ ప్రజలు, యువత, గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొని భక్తిశ్రద్ధలతో ఉత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవానికి గ్రామానికి చెందిన, అమెరికాలో నివసిస్తున్న కుంభం శ్రీనివాస్ రెడ్డి సహకారం అందించగా, గ్రామస్తులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఉత్సవ కమిటీ సభ్యులు ఐతగోని యాదగిరి గౌడ్, నాగబండి నరసింహా గుప్తా తదితరులు ఈ ఉత్సవాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నారు. గ్రామ ప్రజల భాగస్వామ్యంతో ఈ దేవత ఉత్సవం మరింత భక్తిశ్రద్ధలతో జరుగుతోందని నిర్వాహకులు తెలిపారు.

# టీజేఎఫ్ రజతోత్సవ పోస్టర్ ను ఆవిష్కరించిన గాదం రమేష్



బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) హైదరాబాదులోని జలవిహార్ లో ఈ నెల 31న నిర్వహించనున్న తెలంగాణ జర్నలిస్టు ఫోరం రజతోత్సవ పోస్టర్ ను బడంగ్పేట్ లో ఆవిష్కరించిన టియుడబ్ల్యూజే హెచ్ 143 రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ గాదం రమేష్. ఈ సందర్భంగా గాధం రమేష్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో అత్యంత కీలకపాత్ర పోషించిన టీజేఎఫ్ 25 వసంతాల సంబరాలు జరుపుకోవడం ఎంతో గర్వకారణమని, దశాబ్దాల పాటు దగాపడ్డ తెలంగాణ ప్రజల విముక్తి కోసం మలిదశ ఉద్యమంలో ప్రజలను చైతన్య పరచడంలో తెలంగాణ జర్నలిస్టులు కీలక పాత్ర పోషించారని, ఈనెల 31న జలవిహార్ లో నిర్వహిస్తున్న రజతోత్సవాలకు రంగారెడ్డి జిల్లా నుండి జర్నలిస్టుల పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టెంజు ప్రధాన కార్యదర్శి సతీష్ యాదవ్, జంగయ్య గౌడ్, కృష్ణ, వినయ్, మోహన్, సురేష్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# గద్దర్ అవార్డులపై చిరంజీవి హర్షం

### అవార్డు దక్కిన వారికి శుభాకాంక్షలు

హైదరాబాద్,మే29(ఆర్ఎన్ఎ): తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్-2024పై అగ్ర కథానాయకుడు చిరంజీవి హర్షం వ్యక్తం చేశారు. అవార్డులు దక్కించుకున్న ప్రతి ఒక్కరికీ ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు చెప్పారు. అవార్డుల సంప్రదాయాన్ని పునరుద్ధరించిన సీఎం రేవంత్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డ్సకు ఎంపి-కై-న ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు. రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు నిజంగా ఎంతో విలువైనది. సృజనాత్మక రంగంలో ఉన్న ప్రతి నటు-డు, -టె-క్నీషియన్‌కు ఎంతో ప్రేరణనిస్తుంది. అద్భుతమైన సంప్రదాయాన్ని తెలంగాణ ప్రభుత్వం పునరుద్ధరించటం, ఎంతో గొప్ప ప్రోత్సాహాన్నిస్తోంది. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, సంబంధితశాఖ మంత్రులు, అధికారులకు, అవార్డుల కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చిరంజీవి తెలిపారు. గద్దర్ అవార్డుల ప్రకటనపై అగ్ర కథానాయకులు అల్లు అర్జున్, ఎన్టీఆర్ సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. 'కమిటీ-కుర్రోళ్లు' చిత్ర నిర్మాత నిహారిక కొణిదెల, చిత్ర బృందం సైతం సంతోషం వ్యక్తం చేసింది. ఈ చిత్రానికి జాతీయ సమైక్యత, మత సామరస్యం, అణగారిన వర్గాల సామాజిక అభ్యున్నతిపై తీసిన ఉత్తమ ఫీచర్ ఫిల్మ్ అవార్డు వచ్చింది.

# ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపికలో అలసత్వం తగదు

హైదరాబాద్,మే29(ఆర్ఎన్ఎ): ఇందిరమ్మ ఇళ్ల జాబితా రూపకల్పనలో అలసత్వం తగదని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. నిబంధనల మేరకు జాబితా సిద్ధంచేయాలన్నారు. నిర్దేశిత సమయానికి లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందించాలన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టర్ల తీరుపై మంత్రి పొంగులేటి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ అనుమతుల మంజూరులో నిర్లక్ష్యం తగదన్నారు. జూన్ 6లోపు లబ్ధిదారుల జాబితా తయారు చేయాలని మంత్రి ఆదేశించారు. లబ్ధిదారుల జాబితాతో ప్రొసీడింగ్స్ కాపీలను అందించాలన్నారు. నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మిన వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. వీటి నియంత్రణకు పోలీస్, వ్యవసాయ శాఖ సమన్వయంతో పని చేయాలన్నారు.

# వరుస సంక్షోభాలతో బెంగాల్ సతమతం

- రాష్ట్రంలో నిర్మమత ప్రభుత్వం నడుస్తోంది
- ఇటీవలి అల్లర్లలో గుండాలకు స్వేచ్ఛ
- ప్రభుత్వాన్ని నడిపేది ఇలాగేనా
- ఆపరేషన్ సిందూర్ ఆగిపోలేదు
- బెంగాల్ ర్యాలీలో మమతపై విరుకుపడ్డ మోడీ




**కోల్‌కతా,(క్రైమ్ మిర్రర్):** ప్రస్తుతం బెంగాల్ రాష్ట్రం వరుస సంక్షోభాలతో సతమతమవుతోందని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీని ఉద్దేశించి ప్రధాని తీవ్ర విమర్శలు చేశారు. ముర్షిదాబాద్, మాల్డాలో చోటుచేసుకున్న ఘర్షణలు ఆమె ప్రభుత్వ క్రూరత్వం, ఉదాసీనతకు నిదర్శనమని ధ్వజమెత్తారు. గురువారం పశ్చిమ బెంగాల్‌లోని అలీపుర్‌దువార్‌లో జరిగిన ర్యాలీలో ప్రధాని మోడీ పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు. ఇండియా... విక్షిత్ భారత్‌గా మారాలంటే.. పశ్చిమ బెంగాల్‌ను కూడా విక్షిత్ పశ్చిమ బెంగాల్‌గా మార్చడం ముఖ్యమని తెలిపారు. పశ్చిమ బెంగాల్‌కు కొత్త శక్తిని నింపాల్సిన అవసరం ఉందని.. జ్ఞానం.. విజ్ఞాన కేంద్రంగా 'మేక్ ఇన్ ఇండియా' కేంద్రంగా మార్చాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 'నిర్మమత (దయలేని) ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. ఆ రాష్ట్రంలో నిర్వహించిన ర్యాలీలో ఈ వ్యాఖ్యలు చేశారు. కేంద్రం తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఇటీవల మాల్డా, ముర్షిదాబాద్, సౌత్ 24 పరగణాలు, హుగ్లీ జిల్లాల్లో నిరసనకారులు పెద్దఎత్తున ఆందోళనకు దిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పలు ప్రధాన రహదారులు, రైల్వే ట్రాక్‌లను దిగ్బంధించారు. ఈ క్రమంలోనే పోలీసులపైనా ఆందోళనకారులు రాళ్లు రువ్వడంతో లాఠీఛార్జికి దారితీసింది. ముర్షిదాబాద్ ప్రాంతంలో పోలీసు వాహనాలకు నిప్పు పెట్టడం వంటి ఘటనలతో అక్కడ విధ్వంసానికి దారితీసింది. ఈ ఘర్షణలపై కలకత్తా హైకోర్టు నియమించిన నిజనిర్ధారణ కమిటీ– ఇచ్చిన నివేదికతో ఇప్పటికే తృణమూల్ కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వక్ఫ్ చట్ట వ్యతిరేక నిరసనల ఫలితంగా చెలరేగిన మతపరమైన ఘర్షణలకు స్థానిక ఎమ్మెల్యే, నాయకులు కారణమని నివేదిక ప్రస్తావించింది. ఆ సమయంలో పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడాన్ని ఎత్తిచూపింది. ఈ వ్యవహారం భాజపా చేతిలో అస్త్రంగా మారింది. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికల జరగనున్న నేపథ్యంలో తాజా ర్యాలీలో మమత ప్రభుత్వాన్ని మోదీ ఎండగట్టారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీ వ్యక్తులు కొన్ని ఇళ్లను గుర్తించి తగులబెడుతుంటే, పోలీసులు దానిని అడ్డుకోకుండా చూస్తూ ఉంటే.. అది ఎంతటి భయానక పరిస్థితో అర్థంచేసుకోండి. ఇక్కడి ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం లేదు. ప్రభుత్వాన్ని నడిపేది ఇలాగేనా..? బుజ్జగింపు రాజకీయాల పేరిట గూండాలకు స్వేచ్ఛనిచ్చారు. ఇక్కడ ప్రతి సమస్యకు కోర్టు జోక్యం చేసుకోవాల్సి వస్తుంది. లేకపోతే ఏదీ పరిష్కారం కాదని మోదీ దుయ్యబట్టారు. ఈ ర్యాలీలో ఆపరేషన్ సిందూర్ గురించి ప్రస్తావించారు. ఆ ఆపరేషన్ ఇంకా పూర్తికాలేదని బెంగాల్ గడ్డ మీద నిలబడి, 140 కోట్ల మంది భారతీయుల తరఫున ప్రకటిస్తున్నాను. ఏప్రిల్ 22 జరిగిన పహల్గాం ఉగ్రదాడిపై బెంగాల్‌లో కూడా తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. సిందూరం శక్తి ఏంటో మన ఆర్మీ ఉగ్రవాదులకు రుచి చూపించింది. మనం వారి ఇంట్లోకి ప్రవేశించి, మూడుసార్లు దాడులు చేశామని పాకిస్థాన్ అర్థం చేసుకోవాలని అన్నారు. 2016లో జరిగిన సర్జికల్ స్ట్రయిక్స్, 2019లో జరిగిన బాలాకోట్ దాడులు, ఇప్పటి ఆపరేషన్ సిందూర్‌ను ఉద్దేశించి మోదీ పరోక్షంగా ప్రస్తావించారు.

# ప్రజల్లోకి విస్తృతంగా సంక్షేమ కార్యక్రమాలు




**ఖమ్మం,(క్రైమ్ మిర్రర్):** అన్ని సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మంలో ప్రభుత్వ పథకాల అమలుతీరుపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈసారి ధాన్యం దిగుబడి రికార్డు స్థాయిలో వచ్చిందని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో కూడా రానంత ధాన్యం దిగుబడి వచ్చిందని తెలిపారు. రికార్డు స్థాయిలో వస్తే.. అంతే స్థాయిలో సేకరిస్తున్నాం. సన్న వడ్లకు బోనస్ ఇవ్వడంలో ఎలాంటి లోపాలు జరగవద్దు. పేదల ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తున్న రాష్ట్రం మరొకటి లేదు. పేదల ఇంటి నిర్మాణానికి గత భారాస ప్రభుత్వం కూడా రూ.5 లక్షలు ప్రకటించింది. కానీ పదేళ్లలో ఒక్కరికి కూడా ఇవ్వలేదు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలి. పూర్తిస్థాయిలో భూభారతి అమలుకు సిద్ధం అవుతున్నాం. ధరణిని రద్దు చేస్తామని ఎన్నికల అజెండాలోనే పెట్టాం అని భట్టి విక్రమార్క తెలిపారు. అధికారులతో డిప్యూటీ– సీఎం భట్టి విక్రమార్క సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని జిల్లాలకు సంబంధించిన ఇంఛార్జ్ మంత్రులు సమావేశాలు ఏర్పాటు– చేసుకుంటున్నారు.. 65 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని, ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. ధాన్యం కొనుగోలులో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ముందజలో ఉంది.. వారం రోజుల్లో నగదు కూడా వారి అకౌంట్లలో జమ,ఏశాం.. గతంలో 2, 3 నెలలు అయిన నగదు వేసేవారు కాదు అని ఆరోపించారు. దీనికి అధికారులకు అభినందనలు.. అలాగే, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి.. దేశంలో ఎక్కడ లేని విధంగా 5 లక్షల రూపాయలతో ఇళ్లు శాంక్షన్ చేశాం.. నియోజకవర్గానికి 3500 ఇల్లు కేటాయించడం గొప్ప విషయం.. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి హౌసింగ్ మంత్రి కసరత్తు చేస్తున్నారు.. 4 లక్షల 56 వేల ఇళ్లకు నిర్మాణాలు చేపడుతున్నాం అని భట్టి విక్రమార్క తెలిపారు. అలాగే, సీజన్ మొదలైంది కాబట్టి విత్తనాల పంపిణీ మంచిగా జరగాలి.. నకిలీ విత్తనాలు అమ్మేవారికి జిల్లాలో పుట్టగతులు ఉండవు అని ఉప ముఖ్యమంత్రి భట్టి వార్నింగ్ ఇచ్చారు. నకిలీ విత్తనాలు విక్రయించే వారు తీవ్రమైన పరిణామాలు ఎదుర్కొవల్సి వస్తుందన్నారు. ఇక, ధరణి పోర్టల్ ను పదేళ్లు చూశాం.. ధరణిలో బంధించిన వాటిని బయటకు తీసుకుని వచ్చేది, ప్రజలకు సరళమైన, న్యాయమైన హక్కులన్నింటినీ కాల రాసిన చట్టం ధరణి అని ఆరోపించారు. ధరణినీ తొలగిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చాం, దానికి తగ్గట్టు–గానే మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కసరత్తు చేశారు.. అందుకే భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చాం పేదలకు అనుకూలంగా ఇది పని చేస్తుందని డిప్యూటీ– సీఎం విక్రమార్క పేర్కొన్నారు. ఇక, తెలంగాణ రాష్ట అవతరణ దినోత్సవం జూన్ 2వ తేదీన పెద్ద ఎత్తున నిర్వహిస్తామని డిప్యూటీ సీఎం భట్టి తెలిపారు. జిల్లా కలెక్టర్లు జాగ్రత్తగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు నిర్వహించాలి అన్నారు. ఈ వేడుకల్లో సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టాలి.. రాజీవ్ యువ వికాసానికి సంబంధించి లిస్ట్ మొత్తం ఇంఛార్జ్ మంత్రికి అప్పగించాలి అని సూచించారు. అధికారులు ఎక్కడ కూడా ఉదాసీనత వ్యక్త పర్చొద్దు.. గతంలో ఉన్న ప్రభుత్వం అన్ని విభాగాలను గాలికి వదిలి వేసింది.. బడ్జెట్ పరంగా ఏ ఇబ్బంది లేదు, పూర్తి స్థాయిగా నిధులు విడుదల చేస్తామన్నారు. సీజన్ వ్యాధులకు సంబంధించి కలెక్టర్లు సీరియస్ గా పని చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పుకొచ్చారు. తాగునీరు లీకేజీలపై శ్రద్ధ వహించాలని, ఆసుపత్రుల్లో సేవలు మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు. గతంలో ప్రభుత్వాలు విభాగాలను గాలికి వదిలేశాయి. కానీ ప్రస్తుతం బడ్జెట్ పరంగా ఎలాంటి ఇబ్బంది లేదు, నిధులు విడుదల చేస్తాం అన్నారు. పదేళ్లు వెనుకపడ్డాం. ఇప్పుడు పరుగులు పెట్టక తప్పదు. లక్ష్యాలను చేరుకోవాలంటే ఇదే మార్గం అంటూ భట్టి స్పష్టమైన సందేశం ఇచ్చారు.కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

# ప్రభాకర్ రావుకు పాస్ పోర్టు ఇవ్వండి : సుప్రీం కోర్టు

ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ టి. ప్రభాకర్ రావుకు సుప్రీం కోర్టులో కొంత ఊరట దక్కింది. ప్రభాకర్ రావు ముందస్తు బెయిల్ పిటిషన్ ను విచారించిన సుప్రీంకోర్టు ప్రభుత్వాలకు, పోలీసులకు కీలక ఆదేశాలిచ్చింది. ప్రభాకర్ రావు కు పాస్ పోర్టును ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. పాస్ పోర్టు వచ్చిన మూడు రోజుల్లో ప్రభాకర్ రావు ఇండియాకు రావాలని.. ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణకు హాజరై పూర్తిగా సహకరించాలని ఆదేశించింది. ఈమేరకు అండర్ టేకింగ్ ఇవ్వాలని జస్టిస్ నాగరత్న, జస్టిస్ సతీశ్ చంద్రశర్మ ధర్మాసనం స్పష్టం చేసింది. తదుపరి విచారణ వరకు ప్రభాకర్ రావును అరెస్టు చేయవద్దని ఆదేశించింది. ఇప్పటికిప్పుడు కఠిన చర్యలు తీసుకోవద్దని రాష్ట్రప్రభుత్వానికి నిర్ధేశించింది. తాత్కాలిక ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. పిటిషన్ తదుపరి విచారణ ఆగస్టు 5 కి వాయిదా వేసింది. ముందస్తు బెయిల్ మంజూరు చేస్తే భారత్ కు తిరిగి వస్తానని ప్రభాకర్ రావు పిటిషన్ లోనే వెల్లడించారు. ఈ పిటిషన్ పై గురువారం విచారించిన సుప్రీం ధర్మాసనం.. ప్రభాకర్ రావుకు తాత్కాలిక ముందస్తు బెయిల్ మంజూరు చేయడంతో పాటు వెంటనే ఇండియాకు తిరిగి రావాలంటూ ఆదేశాలు జారీ చేసింది.

# నీచ రాజకీయాలచేసే అలవాటు బిజెపికి లేదు

- పదేళ్లలో కెసిఆర్ ముంచితే..పదినెల్లో రేవంత్ ముంచాడు
- బిఆర్ఎస్ విలీనంపైతనకు తెలియదు
- కవిత మాటలను నమ్మడానికి సిద్దంగా లేరు
- కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరవుతా
- మీడియాతో ఈటెల రాజేందర్ వెల్లడి



**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** నీచ రాజకీయాలు చేసే అలవాటు బిజెపికి లేదని బిజెపి మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. నీచ రాజీకీయాలు భాజపాకి అలవాటు లేదు. పదేళ్లలో కేసీఆర్‌ను నమ్మి ప్రజలు మోసపోయారు. ఆ తర్వాత కాంగ్రెస్‌ను నమ్మి మరోసారి మోసపోయారు. పక్కరాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుంటే.. తెలంగాణ వెలవెలబోతోందని వ్యాఖ్యానించారు. అందుకే తెలంగాణలో భాజపా అధికారంలో ఉంటే బాగుండని ప్రజలు భావిస్తున్నారని ఈటల రాజేందర్ అన్నారు. రాష్ట్రంలో ఎవరూ కొత్తగా పార్టీ పెట్టబోరని, ఎవరిని నమ్మాలో, ఎవరిని నమ్మకూడదో అర్థం కావడం లేదని తెలిపారు. భాజపా కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. భాజపా స్టేట్ ఫైట్ తప్పు.. స్ట్రీట్ ఫైట్

చేయదు. అప్పుల ఊబి నుంచి రాష్ట్రం బయటపడాలంటే భాజపా అధికారంలోకి రావాలన్నారు. కవిత తెలంగాణ వాదులను కలవడం నేరం కాదు..కానీ, నాయకులు, కుటుంబీకుల ఫోన్లు ట్యాప్ చేయడం మాత్రం నేరం. ఇవన్నీ నేర్పించింది కేసీఆర్ కాదా? నేతల మధ్య కంచెలు నాటింది కేసీఆర్.. దాన్ని రేవంత్ కొనసాగిస్తున్నారు. కేసీఆర్ ఎదురుపడితే నమస్కారం పెడతా.. అది సంస్కారం. కాళేశ్వరం కమిషన్ విచారణకు బాధ్యతాయతమైన ఎంపీగా, ఆర్థికశాఖ మాజీ మంత్రిగా హాజరవుతానని ఈటల తెలిపారు.భారాస.. భాజపాలో ఎందుకు విలీనమవుతుంది. మేమెందుకు వారిని చేర్చుకుంటాం. ఉద్యమకారులను కలిసి ఎమ్మెల్సీ కవిత ఏం చేస్తారు. కవిత దగ్గర ఉద్యమకారుల జాబితా ఉందా? మావోయిస్టుల అంశంపై కేసీఆర్ ద్వంద్వ వైఖరి కనబరిచారు. అధికారంలోకి రాకముందే జైలుకు వెళ్లి.. కూర రాజన్నను కలిశారు. అధికారంలోకి వచ్చాక నెల రోజుల్లోనే ఆయనలో భూమికి, ఆకాశానికి మధ్య ఉన్నంత తేడా వచ్చింది. ఇటీవల నిర్వహించిన భారాస సమావేశంలో అపరేషన్ కగార్ ఆపాలని కేంద్రానికి లేఖ రాస్తానన్నారు రాశారా అని ఈటల ప్రశ్నించారు. ఇకపోతే కొత్తగా ఎవరు పార్టీ పెట్టినా నమ్మే పరిస్థితి లేదని ఈటల రాజేందర్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ, బీజేపీలో కలుపుతున్నారన్న వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. కవిత జైల్లో ఉన్నప్పుడు విలీనం కోసం బీఆర్ఎస్ ప్రయత్నం చేయొచ్చున్నారు.. బీజేపీ నుంచి ఎవరూ ప్రయత్నించలేదని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమకారులను కలుస్తానని కవిత అంటోందని.. కవిత కలిసి ఏం చేస్తదని విమర్శించారు. అందులో కొందరు చనిపోయారని.. కొందరు ఇంకెక్కడో ఉన్నారో తెలియదు, మరి కొందరు పార్టీలు మారారని చెప్పారు. రాష్ట్రాన్ని పదేళ్లలో కేసీఆర్ ముంచితే.. పది నెలల్లోనే రేవంత్ ముంచాడని ఎద్దేవా చేశారు. వీళ్లకు మరోసారి ఓటు వేయద్దొని ప్రజలు డిసైడ్ అయ్యారన్నారు. పక్క రాష్ట్రం కేంద్ర సహకారంతో శరవేగంగా అభివృద్ధి చెందుతుందని.. ఇక్కడ మాత్రం అప్పులతో ఇబ్బంది పడే పరిస్థితి దాపురించిందన్నారు. రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి చెందాలంటే బీజేపీ వస్తేనే సాధ్యమని అభిప్రాయం వ్యక్తం చేశారు. కవిత విలీనం కామెంట్లపై ఈటల రాజేందర్ స్పందించారు.. గాలి వార్తలకు నేను ఏం సమాధానం చెప్పాలి.. తెలిస్తే చెబుతా కానీ, తెలియకుండా ఏం చెప్పాలి.. నేను జిమేదార్ ఉన్న రాజకీయ నాయకుడిని.. వాస్తవం ఉంటే మాట్లాడతా, లేకుండా మాట్లాడనని స్పష్టం చేశారు.

# బిఆర్ఎస్‌లో దయ్యాలను పెంచి పోషించిన కెసిఆర్


## పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అప్పులకుప్ప చేశారు

## మండిపడ్డ మంత్రి జూపల్లి కృష్ణారావు

**కామారెడ్డి,(క్రైమ్ మిర్రర్):** ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలో నెలకొన్న అంతర్గత విభేదాలపై మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించారు. కేసీఆర్ దేవుడు.. కానీ ఆయన చుట్టూ దెయ్యాలు ఉన్నాయన్న కవిత కామెంట్స్పై ఆయన రియాక్ట్ అయ్యారు. కేసీఆర్ చుట్టూ దెయ్యాలు ఉన్నాయని.. ఆయన కూతురు కవిత చెప్పిన దాంట్లో అబద్ధం ఏమి లేదు. బీఆర్ఎస్లో ఆ దెయ్యాలను పెంచి పోషించింది స్వయంగా కేసీఆరేనని జూపల్లి హాట్ కామెంట్స్ చేశారు. గురువారం కామారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇంచార్జ్ మంత్రి మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ హాజరయ్యారు. ఈ సందర్భంగా జూపల్లి మాట్లాడుతూ.. గత పదేళ్లు తెలంగాణను పాలించిన కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని ఆరోపించారు. బీఆర్ఎస్ సర్కార్ చేసిన అప్పులకు ప్రతి నెల మా ప్రభుత్వం వడ్డీ కడుతోందని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బీఆర్ఎస్ ఆగం చేసిన.. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మా ప్రభుత్వం పథకాలను ఆపకుండా నిరంతరంగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ సిందూర్ చేపట్టడాన్ని కాంగ్రెస్ పార్టీ స్వాగతించింది. కానీ అమెరికా మాట విని మధ్యలోనే ఆపరేషన్ సిందూర్ ఆపడం సరికాదని అన్నారు. ఇందిరాగాంధీ ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపారని.. ఆమె హయాంలో పాక్‌తో యుద్ధం ఆపడానికి అమెరికా రాయబారం చేస్తే అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకోవద్దని అగ్రరాజ్యానికి తేల్చి చెప్పారని గుర్తు చేశారు. ఇక, తెలంగాణలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు గెలుపు దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. 70, 80 శాతం సీట్లు– కైవసం చేసుకోవాలని సూచించారు.

# జూరాలకు అప్పడే వరదపోటు

## భారీగా వరదనీటి రాకతో 12 గేట్లు ఎత్తివేత



**గద్వాల,(క్రైమ్ మిర్రర్):** కర్నాటకలోని ఎగువ ప్రాంతాల్లో కురుస్తోన్న భారీ వర్షాలతో జోగులాంబ గద్వాల జిల్లాలోని జూరాల జలాశయానికి భారీగా వరద పోటెత్తుతోంది. దీంతో అప్రమత్తమైన అధికారులు ఇప్పటివరకు 12 గేట్లు ఎత్తి దాదాపు 82వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. మరోవైపు, కర్ణాటక, మహరాష్ట్రలలో కృష్ణా పరీవాహక ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జూరాల ప్రాజెక్టులో గురువారంఉదయానికి 6,900 క్యూసెక్కుల వరకు ఉన్న వరద నీరు.. మధ్యాహ్నానికి 80వేల క్యూసెక్కులకు పెరిగింది. ఈ ప్రాజెక్టు గరిష్ఠ నీటినిల్వ 9.657 టీఎంసీలు. అయితే, మధ్యాహ్నం 3గంటల సమయానికి జలాశయంలో నీటినిల్వ 7.682 టీ–ఎంసీలకు చేరింది. సాయంత్రం అరు గంటలకు వరద 66వేల క్యూసెక్కులకు వరద పెరగటంతో అధికారులు ప్రాజెక్టు గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు.గత 18ఏళ్ల కాలంలో మే నెలలో జూరాల గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేయడం ఇదే తొలిసారని పరీవాహక గ్రామాల ప్రజలు చెబుతున్నారు.మహారాష్ట్రలోని ఉజని డ్యాం పరిసర ప్రాంతాల్లో కురుస్తున్న కుండపోత వర్షాల కారణంగా జలాశయంలోకి వరద పోటెత్తున్నట్లు అధికారులు భావిస్తున్నారు. గురువారం రాత్రి వరకు జూరాలకు వచ్చే వరద లక్ష క్యూసెక్కుల వరకు పెరిగే అవకాశం ఉందని జూరాల ప్రాజెక్టు అధికారులు తెలిపారు.

# సొంతవారి కోసమే చంద్రబాబు సంక్షేమం

### పేదలను విస్మరించి సాగిస్తున్న పాలన

### మీడియా సమావేశంలో మండిపడ్డ మాజీమంత్రి విడుదల రజని

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** సొంతవారికి దోచిపెట్టేందుకే చంద్రబాబు పాలన చేస్తున్నారని, అర్థిక అభివృద్ధి పేరుతో సీఎం చంద్రబాబు నాయుడు తన మనుషులకే మేలు చేస్తున్నారని మాజీ మంత్రి విడదల రజని మండిపడ్డారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మాజీ మంత్రి విడదల రజని మీడియాతో మాట్లాడారు. పేద, మధ్యతరగతి ప్రజలకు సంక్షేమం అనేది చంద్రబాబుకు ఇష్టం లేదన్నారు. మహమ్మారి కరోనా సమయంలో మాజీ సీఎం వైఎస్ జగన్ అన్ని వర్గాలకూ మేలు చేశారని, చంద్రబాబు పాలనలో ప్రజలకు అలాంటి ఆశలన్నీ నీరుగారి పోయాయన్నారు. పేద, మధ్య తరగతి ప్రజల ఆరోగ్యాన్ని ఏం చేయదలచుకున్నారు అని ప్రశ్నించారు. ఇప్పటికే ఆరోగ్య శ్రీ బిల్లులు అందక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, జనాలను ఎందుకు ఇలా పట్టి పీడిస్తున్నారు అని విడదల రజని నిలదీశారు. చంద్రబాబు నాయుడు పాలనలో రైతులు రోడ్డెక్కారు, పరిశ్రమల ఊసే లేదు. అర్థిక అభివృద్ధి పేరుతో బాబు తన మనుషులకే మేలు చేస్తున్నారు. పేద, మధ్యతరగతి ప్రజలకు సంక్షేమం అనేది ఆయనకు ఇష్టం లేదు. కరోనా సమయంలో వైఎస్ జగన్ అన్ని వర్గాలకూ మేలు చేశారు. కానీ చంద్రబాబు పాలనలో ప్రజలకు అలాంటి ఆశలన్నీ నీరుగారిపోయాయి. ఇప్పుడు ఏదడిగినా పీపీపీ పద్ధతి అంటు-న్నారు. మెడికల్ కాలేజీల ద్వారా ఆరోగ్య సేవలను జగన్ గారు విస్తృత పరిచారు. రాష్ట్ర ప్రజలకు మంచి వైద్యం అందించాలని ఆయన భావించారు. 17 మెడికల్ కాలేజీలను తెచ్చారు. వైద్య విద్య చదివే వారి ఆశలను నిజం చేయాలని జగన్ చూశారు. కార్పొరేట్ స్థాయిలో మెడికల్ కాలేజీలను ఏర్పాటు- చేయాలని జగన్ భావించారు. నాణ్యమైన వైద్యాన్ని ఉచితంగా అందించటానికి అడుగులేశారు. అలాంటి మెడికల్ కాలేజీలను చంద్రబాబు నాయుడు ప్రయివేటీ-కరణ చేస్తున్నారు.

# ప్రతికూల వాతావరణం

### ప్రధాని సిక్కిం పర్యటన రద్దు

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** ప్రధానమంత్రి నరేంద్రమోదీ సిక్కిం పర్యటన రద్దయింది. వర్షాలు, ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా ఆయన సిక్కిం పర్యటన రద్దు అయింది. అయితే సిక్కిం 50వ అవతరణ దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ ఢిల్లీ నుంచి వర్చువల్‌గా తన సందేశం వినిపించారు. రూ.750 కోట్ల ప్రాజెక్టులను ఆయన ప్రారంభించనున్నారు. కాగా గురువారం నుంచి మూడు రోజుల పాటు- ప్రధాని మోదీ ఐదు రాష్ట్రాల్లో పర్యటించనున్నారు. 6 బహిరంగ సభలతో పాటు- రోడ్ షోలు నిర్వహించనున్నారు. సిక్కిం, పశ్చిమ బెంగాల్, బిహార్, ఉత్తర ప్రదేశ్, మధ్య ప్రదేశ్ లో ప్రధాని పర్యటించనున్నారు. వివిధ అభివృద్ధి పథకాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతంపై తన సభల్లో ప్రధాని మోదీ ఫోకస్ చేయనున్నారు. ఈ క్రమంలో వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతో ఈరోజు మోదీ సిక్కిం పర్యటన రద్దయింది. తర్వాత ఆయన రాష్ట్రాల పర్యటన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## అధికారిక ర్యాలీలో ఉగ్రదాడి సూత్రధారి

### పాక్ వార్షికోత్సవ ర్యాలీలో కనిపించిన సైఫుల్లా కసూరి

**లాహోర్, (క్రైమ్ మిర్రర్):** పాకిస్థాన్ మర్కజి ముస్లిం లీగ్ (పీఎంఎంఎల్) ఆధ్వర్యంలో దేశ అణు పరీక్షల వార్షికోత్సవ ర్యాలీని నిర్వహించింది. ఈ ర్యాలీలో రాజకీయ నేతలతో కలిసి పహల్గాం ఉగ్రదాడి సూత్రధారి సైఫుల్లా కసూరీ సైతం పాల్గొన్నాడు. ఈ సందర్భంగా సైఫుల్లా కసూరీ మాట్లాడుతూ.. పహల్గాం ఉగ్రదాడికి సూత్రధారిని తానేనంటూ భారత్ ప్రకటించిందన్నారు. ఈ విధంగా తాను ప్రపంచవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించానని తెలిపారు. ఆపరేషన్ సింధూర్ పేరిట భారత్ జరిపిన దాడిలో మరణించిన ముద్దస్సిర్ షాహిద్ పేరిట పంజాబ్ ప్రావిన్స్‌లోని అల్హాబాద్‌లో ఆసుపత్రులు, రహదారులను నిర్మిస్తామన్నారు. అలాగే అతడి పేరును ఒక సెంటర్‌కు పెడతామని చెప్పారు. ఇక భారత్ మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్టుల జాబితాలో ఉన్న తల్హా సయీద్ సైతం ఈ ర్యాలీలో పాల్గొని భారత్‌కు వ్యతిరేకంగా విషం చిమ్మాడు. లష్కరే తోయిబా చీఫ్ హఫీజ్ సయీద్ కుమారుడే ఈ తల్హా సయీద్. 2024లో ఆ దేశంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో లాహోర్ ఎన్ఏ 22 స్థానం నుంచి పోటీ- చేసి ఈ తల్హా సయీద్ ఓటమి పాలయ్యాడు. అతడు పాకిస్థాన్ మర్కజి ముస్లిం లీగ్‌కు అనుబంధంగా కొనసాగుతున్నాడు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం పాకిస్థాన్‌తో గతంలో చేసుకున్న సింధూ జలాల ఒప్పందాన్ని భారత్ రద్దు చేసింది. భారత్ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ.. పాకిస్థాన్‌లోని లాహోర్, కరాచీ, ఇస్లామాబాద్, ఫైసలాబాద్ తదితర నగరాల్లో పీఎంఎంఎల్ ఆధ్వర్యంలో భారీగా ఆందోళనలు చేపట్టింది. ఈ ఆందోళనల్లో హపీజ్ సయీద్ సైతం పాల్గొని భారత్‌కు వ్యతిరేకంగా విమర్శలు గుప్పించిన విషయం విధితమే. ఇక అంతర్జాతీయంగానే కాదు.. పాకిస్థాన్‌లో సైతం లష్కరే తోయిబాపై నిషేధం ఉంది. 2008 ముంబై దాడులకు ఇతడే సూత్రధారి అని ఐక్యరాజ్యసమితి గతంలోనే ప్రకటించింది. అతడు ఈ పీఎంఎంఎల్ వెనుక ఉండి నడిపిస్తున్నాడనే చర్చ బలంగా సాగుతోంది.

## పాక్ గూఢచర్యంలో ప్రభుత్వ ఉద్యోగి

### జైసల్మేర్‌లో షకుర్ ఖాన్ అరెస్ట్


### సంబంధాలపై పోలీసులు ఆరా

**జయపుర, (క్రైమ్ మిర్రర్):** పాకిస్థాన్‌కు గూఢచర్యం చేసిన రాజస్థాన్‌కు చెందిన ప్రభుత్వోద్యోగి షకుర్ ఖాన్‌ను బుధవారం రాత్రి జైసల్మేర్‌లో నిఘా అధికారుల బృందం అరెస్ట్ చేసింది. షకుర్ ఖాన్‌పై గత కొన్ని వారాలుగా దర్యాప్తు బృందాలు నిఘా పెట్టాయి. పాక్ దౌత్య కార్యాలయంతో సంబంధాలు ఉన్నట్లు- అనుమానిస్తున్నారు. ఉన్నత స్థాయి సమాచారం మేరకు షకుర్ ఖాన్‌ను అరెస్ట్ చేసినట్లు ఎస్పీ సుధీర్ చౌదరి తెలిపారు. ఇక షకుర్ ఖాన్ ఫోన్‌లో పలువురి పాకిస్థానీయుల నంబర్లు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వీటి గురించి సరైన సమాధానం ఇవ్వలేనట్లుగా తెలుస్తోంది. అతను పాకిస్థాన్‌కు ఏడు సార్లు వెళ్లినట్లుగా గుర్తించారు. అయితే మొబైల్స్‌లో కొన్ని ఫైల్స్ డిలీట్ అయినట్లుగా కనిపెట్టారు. అలాగే బ్యాంక్ ఖాతాలపై కూడా దృష్టి పెట్టారు. ఇటీవలే ఒక ఖాతా క్లోజ్ అయింది. దానిపై కూడా ఆరా తీస్తున్నారు. షకుర్ ఖాన్ తరచుగా మొహమ్మద్ తండ్రి ఘాజీ ఫకీర్‌ను కలిసేవాడని స్థానికులు చెబుతున్నారు. సోషల్ మీడియాలో షకుర్ ఖాన్, మొహమ్మద్, ఘాజీ ఫకీర్ ఫొటోలు ప్రత్యక్షమయ్యాయి. ఇక 2021లో ఘాజీ ఫకీర్ మరణించారు. మే 7న ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్-పాకిస్థాన్ సరిహద్దులో జైసల్మేర్‌పై అధికారులు నిఘా పెట్టినట్లుగా పోలీసు సూపరింటెండెంట్ సుధీర్ చౌదరి తెలిపారు. సరిహద్దులో అనుమానాస్పద కార్యకలాపాలకు పాల్పడుతున్న ఆరుగురు వ్యక్తులను ప్రశ్నించడానికి అదుపులోకి తీసుకున్నారు. విచారణ కోసం అదుపులోకి తీసుకున్న ఏడో వ్యక్తి షకుర్ ఖాన్ అని వెల్లడించారు.

# ఆదివారాల్లోనూ రేషన్ పంపిణీ

### జూన్ 1 నుంచే అమలుకు నిర్ణయం.. పౌర సరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** జూన్ 1 నుంచి దివారాల్లోనూ రేషన్ షాపుల ద్వారా సరుకులు పంపిణీ చేస్తామని పౌర సరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ప్రజల ఇబ్బందులు గుర్తించి రేషన్ షాపుల ద్వారా పంపిణీకి శ్రీకారం చుట్టాం అని, రైస్ స్మగ్లింగ్ అనేది లేకుండా చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. పనులు మానుకుని రేషన్ వ్యాన్ కోసం ఎదురు చూసే విధానానికి స్వస్తి పలికామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ప్రజల కోసం పని చేస్తున్నాయని చెప్పారు. మార్కెట్‌లో ధరల పెరుగుదల ఉంటే.. సబ్సిడీపై రేషన్ షాపుల ద్వారా ఇస్తామని స్పష్టం చేశారు. ప్రతి నెల 1 నుంచి 15వ తేదీ వరకు ఆదివారాల్లో కూడా రేషన్ షాపులు పని చేస్తాయని మంత్రి నాదెండ్ల పేర్కొన్నారు. జూన్ ఒకటి నుంచి రేషన్ షాపుల ద్వారా నిత్యావసర వస్తువుల పంపిణీకి ప్రభుతం అన్ని ఏర్పాట్లు చేసింది. దాదాపు 29,760 రేషన్ డిపోల ద్వారా ఇచ్చేలా పౌరసరఫరాల శాఖ ఏర్పాట్లు- పూర్తి చేసింది. విజయవాడ మధురానగర్‌లోని 218 రేషన్ షాపులో అధికారులు ట్రయల్ రన్ నిర్వహించారు. మంత్రి నాదెండ్ల మనోహర్, పౌరసరఫరాల శాఖ కమిషనర్ సౌరభ్ గౌర్ స్వయంగా పరిశీలించారు. ఈపోస్ మిషన్, ఎలక్ట్రానిక్ కాటా పని తీరును దగ్గరుండి మరీ చెక్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ...



'జూన్ 1 నుంచి రేషన్ షాపుల ద్వారా సరుకులు పంపిణీ చేస్తాం. 29,760 షాపుల్లో అన్ని ఏర్పాట్లు- చేశాం. గత ప్రభుత్వం ఇంటింటికీ రేషన్ పేరుతో మాయ చేసింది. వేల కోట్లు- దుర్వినియోగం అయ్యేలా చేశారు. ప్రజల ఇబ్బందులు గుర్తించి రేషన్ షాపుల ద్వారా పంపిణీకి శ్రీకారం చుట్టాం. రైస్ స్మగ్లింగ్ అనేది లేకుండా చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నాం. ఈకేవైసీ 96 శాతం పూర్తి చేశాం.. దేశంలోనే ఇది ఒక రికార్డు. పనులు మానుకుని రేషన్ వ్యాన్ కోసం ఎదురు చూసే విధానానికి స్వస్తి పలికాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ప్రజల కోసం పని చేస్తున్నాయని చెప్పారు.

'కోటి 46 లక్షల రేషన్ కార్డులు ఏపీలో ఉన్నాయి. జూన్ ఒకటి నుంచి 4.40 లక్షల మందికి సరుకులు ఇస్తున్నాం. మార్కెట్‌లో ధరలు పెరుగుదల ఉంటే సబ్సిడీపై రేషన్ షాపుల ద్వారా ఇస్తాం. ప్రతి రేషన్ షాపు ఫొటో తీసి యాప్ ద్వారా ఆన్ లైన్లో ఉంచాం. అన్ని షాపులకు ఈ సాయంత్రానికి సరుకులు చేరుతాయి. ఈపోస్ మిషన్, కాటా, సర్వీసింగ్ ఉచితంగా చేయిస్తున్నాం. నేడు రాష్ట్ర వ్యాప్తంగా ట్రయల్ రన్ నిర్వహించాం. 218 షాపు డీలర్ పసుపులేటి శివప్రసాద్ ముప్పై యేళ్లుగా డీలర్‌గా ఉన్నారు. వృద్ధులు, దివ్యాంగులకు వారి ఇళ్లకే వెళ్లి సరుకులు అందజేస్తాం. అన్ని విధాలా డీలర్లను కూడా ఇందుకు సన్నద్ధం చేశాం. 1 నుంచి 15వ తేదీ వరకు ఆదివారాల్లో కూడా రేషన్ షాపులు పని చేస్తాయి. ఎండియూలు పది శాతం డబ్బులు కట్టారు. మిగతా డబ్బు కార్పొరేషన్ ద్వారా కట్టి.. వాహనాలు వారికే ఇస్తున్నాం. ప్రజలు కూడా రేషన్ షాపుల ద్వారానే ఇవ్వాలని కోరుతున్నారు. 15 రోజుల్లో వారికి వీలున్న సమయాల్లో సరుకులు

తెచ్చుకుంటారు. 29,760 రేషన్ షాపుల్లో సరుకులు పంపిణీ ఉంటు-ంది. మార్కెట్లో పెరిగే వస్తువులను బట్టి.. రేషన్ షాపుల్లో తక్కువ ధరకే అందిస్తాం. ప్రతి కుటు-ంబానికి ఆహార భద్రత కల్పించడమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్దేశం' అని మంత్రి నాదెండ్ల తెలిపారు.

# రాయలసీమ అడ్డా..టిడిపి గడ్డ





(మొదటి పేజీ తరువాయి)

ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ అన్నారు. తిరుమల తొలి గడప.. దేవుని కడప. దేవుని కడప, ఒంటిమిట్ట, అమీన్‌పీర్ దర్గా ఉన్న పుణ్యభూమి. పౌరుషం, ఆత్మీయత, మహిళలను గౌరవించడం నేర్చుకోవాల్సిన గడ్డ ఇది. మాస్ జాతర మహానాడు అదిరిపోయింది. పౌరుషాల గడ్డపై పసుపు జెండా రెప రెపలాడుతోందని అన్నారు. మహానాడు బహిరంగ సభలో తన ప్రసంగంతో పార్టీ శ్రేణుల్లో ఉత్తేజం నింపారు. 2024లో మాస్ విక్టరీ మనందరం చూశాం. 94 శాతం స్ట్రయిక్ రేట్‌తో చరిత్రను తిరగరాశాం.ఇది తెలుగుదేశం పార్టీ కార్యకర్తల నాటు దెబ్బ. జెండా పీకేస్తాం అన్నారు, పార్టీ లేకుండా చేస్తామన్నారు.. కానీ వారే అడ్రస్ లేకుండా పోయారు. వై నాట్ 175 అన్నారు.. వారికి ప్రజలు ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదని నారా లోకేశ్ అన్నారు. 175 నియోజకవర్గాలకు గాను 164 సాధించాం ఇది ఆల్ టైం రికార్డ్ అని పేర్కొన్నారు. జెండా పీకేస్తాం అన్నారు.. ఇప్పుడు వాళ్ళ పార్టీ ఆఫీసుకు టూలెట్ బోర్డు పెట్టారని ఆరోపించారు. మన బొమ్మలు పెట్టి బాక్సింగ్ చేశారు.. ప్రజలు ఇప్పుడు ఫుట్‌బాల్ అడుకునే పరిస్థితి వచ్చింది. ఏ తప్పూ చేయని మన అధినేత చంద్రబాబును జైల్లో పెడితే.. ప్రజలు జగన్‌ను తాడేపల్లి ప్యాలెస్‌లో పెట్టి లాక్ చేశారు. మన నాయకులు ట్రెండ్ ఫాలో అవ్వరు.. ట్రెండ్ సెట్ చేస్తారు. అది సినిమా స్క్రీన్ అయినా..పొలిటికల్ స్క్రీన్ అయినా.. ఆయన ఒక లెజెండ్. ఎన్టీఆర్ అంటే మూడు అక్షరాలు కాదు.. ఒక ప్రభంజనం. ఆయనే రాముడు, కృష్ణుడు, అర్జునుడు, భీముడు, కర్ణుడు అంటూ గంభీరఉపన్యాం ఇచ్చారు. సీబీఎన్ అంటే ప్రజలందరికీ ధైర్యం. అభివృద్ధి వికేంద్రీకరణ అనేది మన అజెండా. గత ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌ను అప్పుల ప్రదేశ్‌గా మార్చింది. కొత్త పరిశ్రమలు తీసుకురాకపోగా..పక్క రాష్ట్రానికి పంపారు. ప్రమాదకర మద్యంతో 30వేల మందిని పొట్టన పెట్టుకున్నారు. గత ప్రభుత్వం మద్యం ద్వారా రూ.వేల కోట్లు లూటీ చేసింది. రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు కూటమి ఏర్పడింది. ప్రజలు కూటమిని ఆశీర్వదిస్తే ప్రజా ప్రభుత్వం ఏర్పడింది. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా ప్రతి హామీ నిలబెట్టుకుంటున్నాం అని లోకేశ్ తన ప్రసంగంలో పేర్కొన్నారు.అప్పుడు హైటెక్ సిటీ ఇప్పుడు క్వాంటం హాలీ అని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. ఇక, నా పైన కూడా 23 కేసులు పెట్టారు.. తగ్గేదే లేదు అని ఆనాడే చెప్పాం.. విధ్వంసం పాలనలో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది.. ఒక్క కంపెనీ తీసుకురాక పోగా ఉన్న కంపెనీలను పక్క రాష్ట్రాలకు వెళ్లేలా చేశారు.. జే బ్రాండ్ లిక్కర్ పేరుతో మద్యం కంటే విషం పంచారని ఆరోపించారు. అయితే, పవన్ కళ్యాణ్ నాకు అన్నతో సమానం.. జెండాలు, అజెండాలు పక్కన పెట్టి పవన్ కళ్యాణ్ మన కోసం పని చేశారని చెప్పుకొచ్చారు. ఆగస్టు 15 నుంచి ఆర్టీసీ బస్సులలో ఫ్రీబస్ ను నా అక్కా చెల్లెమ్మలకు కల్పిస్తున్నాం అన్నారు. అలాగే, 16 వేల మందితో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చాం.. గత ఎన్నికల్లో ప్రభుత్వ ఉద్యోగులందరూ కూటమి ప్రభుత్వానికి సహకరించారు.

## ఢిల్లీకి చేరిన మాదిగ సామాజిక ఎమ్మెల్యేలు

### మంత్రివర్గంలో చోటు కోసం డిమాండ్


**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ కేబినెట్ విస్తరణ వివాదం ఢిల్లీకిచేరింది. కేబినెట్‌లో తమకు అవకాశం ఇవ్వాలని మాదిగ సామాజికవర్గం ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తోంది. ఈ క్రమంలో ఢిల్లీలో నలుగురు తెలంగాణ కాంగ్రెస్ మాదిగ సామాజిక వర్గ ఎమ్మెల్యేలు మకాం వేశారు. అడ్లూరు లక్ష్మణ్, మందుల సామెల్, కవ్వం పల్లి సత్యనారాయణ, లక్ష్మీ కాంతారావు ఢిల్లీకి వెళ్లారు. వీరు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను వీరు కలువనున్నారు. మంత్రివర్గ విస్తరణలో తమ సామాజిక వర్గ ఎమ్మెల్యేలకు స్థానం కల్పించాలని ఖర్గే, కేసీ వేణుగోపాల్‌ను ఈ నలుగురు ఎమ్మెల్యేలు కోరనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మీడియాతో మాట్లాడుతూ.. మంత్రివర్గంలో మాదిగ సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం గురించి సీఎం, పీసీసీ, రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్‌కు తెలిపే ఢిల్లీ వచ్చామన్నారు. తమ న్యాయమైన డిమాండ్ అన్నారు. మాదిగ కులస్తునికి ఖచ్చితంగా కేబినెట్‌లో స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో మాదిగ సామాజికవర్గం పెద్ద సామాజిక వర్గమన్నారు. తమ సామాజిక వర్గ ప్రజలకు న్యాయం జరగాలంటే మంత్రివర్గంలో మాదిగ సామాజిక వర్గ ప్రతినిధి ఉండాలన్నారు. మాదిగ వర్గం మొదటి నుంచి కాంగ్రెస్‌కు అండగా ఉందని తెలిపారు. మాలలకు మంత్రివర్గంలో స్థానం కల్పించడం పట్ల తమకు అభ్యంతరం లేదని చెప్పారు. మంత్రివర్గంలో ఎవరుండాలనేది నిర్ణయించేది అధిష్టానం కాబట్టి ఢిల్లీ వచ్చామన్నారు. మంత్రివర్గంలో మాదిగ సామాజిక వర్గానికి కచ్చితంగా స్థానం లభిస్తుందని ఆశిస్తున్నామన్నారు. మొదటి కేబినెట్ ఏర్పాటు-లోనే తమకు అవకాశం దక్కుతుందని భావించామని.. ఇప్పుడు రెండోసారి కేబినెట్ విస్తరణ జరుగుతుంది కాబట్టి ఇప్పుడు మరోసారి తమకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నామన్నారు.

## ప్రధాని వ్యాఖ్యలపై మమతా బెనర్జీ ఫైర్

### టీవీ చర్చకు సిద్ధమేనా అంటూ సవాల్

### బెంగాల్‌పై కోసాధింపు చర్యలు తగవని హితవు

**కోల్‌కతా,(క్రైమ్ మిర్రర్):** ప్రధాని మోదీ-పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మధ్య మాటల యుద్ధం సాగుతోంది. గురువారం ప్రధాని మోదీ పశ్చిమ బెంగాల్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా మమతా బెనర్జీ ప్రభుత్వమే లక్ష్యంగా మోదీ విమర్శలు గుప్పించారు. మమతను ఉద్దేశించి 'నిర్మత' అనే మాటను ఉపయోగించారు. హిందీలో క్రూరత్వం అని అర్థం వచ్చే విధంగా 'నిర్మత' అనే మాటను ప్రధాని మోదీ ఉపయోగించారు. మమత శాంతిభద్రతలను కాపాడడంలో విఫలమైందని.. పౌరుల భద్రతను విస్మరించిందని ఆరోపించారు. గత పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో వక్ఫ్ బిల్లు ఆమోదం పొందిన తర్వాత ముర్షిదాబాద్, హల్దాలో హింస చెలరేగి పలువురు ప్రాణాలు కోల్పోయారు. ఈ అల్లర్లను దృష్టిలో పెట్టుకుని మోదీ విమర్శలు గుప్పించారు. మోదీ విమర్శలపై ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సీరియస్‌గా రియాక్ట్ అయ్యారు. 'ఆపరేషన్ సిందూర్' మాదిరిగా 'ఆపరేషన్ బెంగాల్' చేస్తామని మోదీ వ్యాఖ్యానించడంపై ధ్వజమెత్తింది. ఈ వ్యాఖ్య బెంగాల్ ప్రజలను అవమానించడమేనన్నారు. ప్రతిపక్షం కేంద్రానికి మద్దతుగా విదేశాల్లో అంతర్జాతీయ వేదికలపై ఆపరేషన్ సిందూర్ గురించి టీఎంసీ నేత అభిషేక్ బెనర్జీ గొంతు వినిపిస్తుంటే.. మోదీ మాత్రం రాజకీయ హోలీ ఆడుతున్నారని మండిపడ్డారు. అంతర్జాతీయ వేదికపై కేంద్రాన్ని సమర్థిస్తుంటే మోదీ మాత్రం.. బెంగాల్‌ను కించపరచడానికి ప్రయత్నించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎలాంటి చట్టవిరుద్ధ కార్యక్రమాలు జరుగుతున్నాయో తెలియదా? అని ప్రశ్నించారు. మోదీ.. బెంగాల్ మహిళలను అగౌరవపరిచారని.. తాము మాత్రం ప్రతి ఒక్కరినీ గౌరవిస్తామని.. కానీ ఆత్మగౌరవాన్ని పణంగా మాత్రం పెట్టమని చెప్పారు. 'ఆపరేషన్ బెంగాల్' అని చెప్పడానికి మోదీకి ఎంత ధైర్యం ఉండాలి? అదే జరిగితే రేపే పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికలు నిర్వహించండి.. అందుకు సిద్ధంగా ఉన్నట్లు- మమత ప్రకటించారు. ఇక బెంగాల్ సమస్యలపై లైవ్ టీవీ చర్చకు మోదీ సిద్ధమా? అని మమత సవాల్ విసిరారు. ఆపరేషన్ సిందూర్‌పై కేంద్రం రాజకీయ నాటకాలు ఆడుతోందని ధ్వజమెత్తారు. గురువారం మోదీ ప్రసంగాన్ని విని షాక్ అయినట్లు- చెప్పుకొచ్చారు. అలాంటి మాటలు వినాల్సి రావడం దురదృష్టకరం అన్నారు. కేవలం రాజకీయ మైలేజ్ కోసమే కేంద్రం ఆపరేషన్ సిందూర్ కోడ్ నేమ్ ఉపయోగిస్తోందని ఆరోపించారు.



# ఫైనల్లో బెంగళూరు



## క్వాలిఫయర్-1లో పంజాబ్‌పై ఘన విజయం

## సుయాశ్, హాజిల్‌వుడ్, సాల్ట్ విజృంభణ

## తొమ్మిదేండ్ల తర్వాత తుది పోరుకు బెంగళూరు

**రాయల్ చాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ).. అదరగొట్టింది. తమ చిరకాల కలను సాకారం చేసుకునేందుకు మరో అడుగు ముందుకేసింది. లీగ్ దశ జోరును కీలకమైన ప్లేఆఫ్స్‌లోనూ కొనసాగిస్తూ క్వాలిఫయర్-1లో పంజాబ్ కింగ్స్‌ను మట్టికరిపించింది. వార్ వన్‌సైడ్ అన్నట్లు ఏకపక్షంగా సాగిన పోరులో ఆర్‌సీబీ సమిష్టి ప్రదర్శనతో సత్తాచాటుతూ ఘన విజయంతో ఫైనల్లోకి దూసుకెళ్లింది. సుయాశ్‌శర్మ స్పిన్ తంత్రానికి తోడు హాజిల్‌వుడ్ నిఖార్సైన పేస్‌తో పంజాబ్ పేకమేడను తలపిస్తూ 101 పరుగులకే కుప్పకూలింది. సొంత ఇలాఖాలో సత్తాచాటుదామనుకున్న పంజాబ్ ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసింది. స్వల్ప లక్ష్యఛేదనలో ఫిల్ సాల్ట్ సుడిగాలి ఇన్నింగ్స్‌తో 10 ఓవర్లలోనే ఘన విజయాన్ని ముద్దాడింది. ఈ క్రమంలో తొమ్మిదేండ్ల తర్వాత ఆర్‌సీబీ తుది పోరుకు అర్హత సాధించి 'ఈ సాలా కప్ నమదే' స్వప్నానికి సమీపంలో నిలిచింది.**

ముల్లాన్‌పూర్: ఆర్‌సీబీ ఐపీఎల్‌లో ఒక ఎమోషన్! ఈ సాలా కప్ నమదే అంటూ ప్రతీ సీజన్‌లో అభిమానుల భారీ అంచనాలు మోసే ఆర్‌సీబీ ఈసారి ఆ దిశగా ఒక్కో అడుగు ముందుకేస్తున్నది. లీగ్ దశలో ప్రత్యర్థులను పడగొడుతూ టాప్-2లో నిలిచిన ఆర్‌సీబీ అదే దూకుడుతో పంజాబ్ కింగ్స్‌ను చెడుగుడు ఆడుకుంది. గురువారం జరిగిన లో స్కోరింగ్ మ్యాచ్‌లో ఆర్‌సీబీ 8 వికెట్ల తేడాతో(10 ఓవర్లు మిగిలుండగానే) పంజాబ్‌పై చిరస్మరణీయ విజయం సాధించింది. 2016 తర్వాత తొలిసారి తుదిపోరులో నిలిచిన ఆర్‌సీబీ..క్వాలిఫయర్-2 విజేతతో ఫైనల్లో తలపడుతుంది. తొలుత సుయాశ్ శర్మ (3/17), హాజిల్‌వుడ్ (3/21) ధాటికి పంజాబ్ 14.1 ఓవర్లలో 101 పరుగులకు కుప్పకూలింది. ఆర్‌సీబీ బౌలింగ్ విజృంభణకు స్టొయినిస్(26) మినహా అందరూ ఘోరంగా విఫలమయ్యారు. యశ్ దయాల్ (2/26) రెండు వికెట్లు తీశాడు. ఆ తర్వాత లక్ష్యఛేదనకు దిగిన బెంగళూరు 10 ఓవర్లలో రెండు వికెట్లు కోల్పోయి 106 పరుగులు చేసింది. ఓపెనర్ ఫిల్ సాల్ట్(27 బంతుల్లో 56 నాటౌట్, 6ఫోర్లు, 3సిక్స్‌లు) మెరుపు అర్ధసెంచరీతో జట్టు విజయంలో కీలకమయ్యాడు. కోహ్లీ(12), మయాంక్ అగర్వాల్(19), కెప్టెన్ రజత్ పాటిదార్(15 నాటౌట్) తలో చేయి వేశారు. తన స్పిన్ తంత్రంతో పంజాబ్ నడ్డివిరిచిన సుయాశ్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది.

**సుయాశ్ స్పిన్ ధమాకా :** టాస్ గెలిచిన ఆర్‌సీబీ..పంజాబ్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. పిచ్ పరిస్థితులను సరిగ్గా అంచనా వేయని పంజాబ్ ఆదిలోనే మూల్యం చెల్లించుకుంది. ఈ సీజన్‌లో సూపర్ ఫామ్‌మీదున్న ఓపెనర్ ప్రియాన్ష్ ఆర్య(7) వికెట్‌తో పంజాబ్ పతనానికి నాంది పడింది. యశ్ దయాల్ వేసిన ఇన్నింగ్స్ రెండో ఓవర్‌లో కవర్స్‌లో షాట్ ఆడబోయిన ఆర్య..కృనాల్ పాండ్యా క్యాచ్‌తో తొలి వికెట్‌గా వెనుదిరిగాడు. ఇక్కణ్నుంచి పంజాబ్ వరుసగా వికెట్లు కోల్పోయింది. భువనేశ్వర్ మూడో ఓవర్‌లో వరుసగా రెండు ఫోర్లతో దూకుడు మీద కనిపించిన ప్రభ్‌సిమ్రన్(18) అదే ఓవర్‌లో కీపర్ జితేశ్ క్యాచ్‌తో ఔటయ్యాడు. దీంతో పంజాబ్ 27 పరుగులకే ఓపెనర్లను కోల్పోయింది. ఆ తర్వాత కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్(2)ను హాజిల్‌వుడ్ ఔట్ చేయడంతో పంజాబ్ పీకల్లోతు కష్టాల్లో పడింది. ఆదుకుంటాడనుకున్న ఇంగ్లిస్(4) కూడా ఔట్ కావడంతో పవర్‌ప్లే ముగిసే సరికి పంజాబ్ 48 పరుగులకే 4 వికెట్లు చేజార్చుకుంది. స్టొయినిస్ ఒక్కడే భారీ షాట్లు ఆడుతూ జోరు కనబర్చగా, మిగతా బ్యాటర్లు పెవిలియన్ వెళ్లేందుకు పోటీపడ్డారు. బౌలింగ్ మార్పుగా వచ్చిన స్పిన్నర్ సుయాశ్ ఒకే ఓవర్లో శశాంక్‌సింగ్(3), ముషీర్‌ఖాన్(0)ను ఔట్ చేసి పంజాబ్‌ను ఘోరంగా దెబ్బకొట్టాడు. ఓ ఎండ్‌లో స్టొయినిస్‌కు సహకరించే వారు కరువయ్యారు. అయితే సుయాశ్ బంతిని సరిగ్గా అర్థం చేసుకోని స్టొయినిస్ ఔట్ కావడంతో పంజాబ్ ఇన్నింగ్స్‌కు ఫుల్‌స్టాప్ పడింది.

సాల్ట్ మెరుపుల్ : స్వల్ప లక్ష్యఛేదనలో ఆర్‌సీబీ అదరగొట్టింది. మంచి ఫామ్‌మీదున్న సాల్ట్..బౌలర్ ఎవరన్నది లెక్కచేయకుండా బ్యాటు ఝులిపించాడు. జెమీసన్ బౌలింగ్‌లో కోహ్లీ ఔటైనా సాల్ట్ తన జోరు తగ్గించలేదు. ఈ క్రమంలో బౌండరీలతో చెలరేగిన సాల్ట్ 23 బంతుల్లోనే అర్ధసెంచరీ మార్క్ అందుకున్నాడు. ఐపీఎల్‌లో సాల్ట్‌కు ఇది వేగవంతమైన అర్ధసెంచరీ. మయాంక్(19) ఉన్నంతసేపు సాల్ట్‌కు సహకరించాడు. మయాంక్ ఔట్ తర్వాత వచ్చిన పాటిదార్..ముషీర్ బౌలింగ్‌లో సిక్స్‌తో గెలుపు లాంఛనాన్ని పూర్తి చేశాడు.



**సంక్షిప్త స్కోర్లు**

**పంజాబ్:** 14.1 ఓవర్లలో 101 ఆలౌట్(స్టొయినిస్ 26, ప్రభ్‌సిమ్రన్ 18, సుయాశ్ 3/17, హాజిల్‌వుడ్ 3/21),

**బెంగళూరు:** 10 ఓవర్లలో 106/2(సాల్ట్ 56 నాటౌట్, మయాంక్ 19, జెమీసన్ 1/27, ముషీర్ 1/27)



## జ్యోతి 'పసిడి' పరుగు

### 100 మీ. హర్డిల్స్ స్వర్ణం నిలబెట్టుకున్న ఏపీ అథ్లెట్

### స్టీపుల్‌చేజ్‌లో అవినాశ్‌కు స్వర్ణం

### రిలేలో మహిళలకు బంగారం

### పురుషుల జట్టుకు రజతం

### ఆసియా అథ్లెటిక్స్‌లో భారత్ పతకాల పంట

గుమి (దక్షిణ కొరియా): భారత క్రీడాకారులు ఆసియా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో పతకాల పంట పండిస్తున్నారు. రెండో రోజు అర డజను (6) పతకాలు సాధించిన భారత బృందం మూడో రోజు కూడా మరో ఆరు పతకాలను గెలుచుకుంది. ఆంధ్రప్రదేశ్ అథ్లెట్ జ్యోతి యర్రాజీ 100 మీటర్ల హర్డిల్స్‌లో పసిడి పతకాన్ని నిలబెట్టుకుంది. పురుషుల 3000 మీ. స్టీపుల్‌చేజ్‌లో అవినాశ్ సబ్లే విజేతగా నిలువగా, 4%ఇ%400 మీటర్ల రిలే ఈవెంట్‌లో భారత మహిళల బృందం స్వర్ణం సాధిస్తే... పురుషుల జట్టేమో రజతంతో సరిపెట్టుకుంది. మహిళల లాంగ్‌జంప్‌లో ఆన్సీ సోజన్ రజతం, శైలీ సింగ్ కాంస్య పతకాలు సాధించారు. ఓవరాల్‌గా ఈ మూడు రోజుల్లోనే భారత్ మొత్తం 14 పతకాలతో సత్తా చాటుకుంది. తొలి రోజు రెండు పతకాలు నెగ్గిన భారత బృందం ఈ చాంపియన్‌షిప్‌లో బుధవారం పోటీలు ముగిసే సరికి పతకాల పట్టికలో రెండో స్థానంలో కొనసాగుతోంది.

**తెలుగు తేజం కొత్త రికార్డు**

రెండేళ్ల క్రితం బ్యాంకాక్ (థాయ్‌లాండ్)లో జరిగిన ఆసియా చాంపియన్‌షిప్‌లో జ్యోతి యర్రాజీ బంగారు పతకాన్ని సాధించింది. తాజాగా ఇప్పుడు సరికొత్త రికార్డుతో తెలుగుతేజం స్వర్ణాన్ని నిలబెట్టుకుంది. గురువారం జరిగిన మహిళల 100 మీటర్ల హర్డిల్స్‌లో పోటీని 12.96 సెకన్లలో పూర్తిచేసిన ఏపీ అథ్లెట్ విజేతగా నిలిచింది. ఈ క్రమంలో ఆమె 1998లో కజకిస్తాన్ అథ్లెట్ ఓల్గా షిషిజినా (13.04 సె.) రికార్డును అధిగమించింది. ఈ టైమింగ్‌నే 2011లో చైనా క్రీడాకారిణి సున్ యావె (13.04 సె.) నమోదు చేసింది. 2023%-%బ్యాంకాక్ ఈవెంట్‌లో జ్యోతి (13.09 సె.) బంగారు పతకాన్ని గెలిచింది. తద్వారా ఆసియా చాంపియన్‌షిప్ చరిత్రలో హర్డిల్స్‌లో స్వర్ణాలు నిలబెట్టుకున్న అరుదైన ఐదుగురు అథ్లెట్ల క్లబ్‌లో చేరింది. ఎమి అకిమొతొ (జపాన్‌బీ 1979, 1981, 1983), జాంగ్ యు (చైనాబీ 1991, 1993), సు యిన్‌పింగ్ (చైనాబీ 2003, 2005), సున్ యావె (చైనాబీ 2009, 2011)ల సరసన ఆంధ్రప్రదేశ్ అథ్లెట్ జ్యోతి నిలిచింది.

## క్వార్టర్స్‌లో సాత్విక్ జోడీ

సింగపూర్ : సింగపూర్ ఓపెన్‌లో భారత స్టార్ జోడీ సాత్విక్‌సాయిరాజ్, చిరాగ్‌శెట్టి క్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. గురువారం జరిగిన ప్రిక్వార్టర్స్ పోరులో సాత్విక్, చిరాగ్ ద్వయం 19-21, 21-16, 21-19తో ఏడోసీడ్ సాబర్ కర్యమన్, రెజా పాహ్లెవి(ఇండోనేషియా)పై అద్భుత విజయం సాధించింది. గంటా 14 నిమిషాల పాటు సాగిన పోరులో తొలి గేమ్‌ను చేజార్చుకున్న సాత్విక్, చిరాగ్ పుంజుకుని పోటీలోకి వచ్చారు. కండ్లు చెదిరే స్మాష్‌లకు తోడు నెట్‌గేమ్‌తో ప్రత్యర్థిపై ఆధిపత్యం చెలాయించిన మన జోడీ వరుస గేముల్లో మ్యాచ్‌ను కైవసం చేసుకుంది. మరో సింగిల్స్‌లో ప్రణయ్ 16-21, 14-21తో పొపోవ్(ఫ్రాన్స్) చేతిలో ఓడాడు. మహిళల సింగిల్స్ రెండో రౌండ్‌లో పీవీ సింధు 9-21, 21-18, 16-21తో చెన్ యుఫీ(చైనా) చేతిలో ఓడి నిష్క్రమించింది. మహిళల డబుల్స్‌లో త్రిసా జాలీ, గాయత్రి గోపీచంద్ ద్వయంతో పాటు మిక్స్‌డ్ డబుల్స్‌లో రోహన్‌కపూర్, రుత్వికా శివానీ జంట పోరాటం ముగిసింది.

## గాఫ్ ముందంజ

### ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్



పారిస్: ప్రతిష్టాత్మక ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీలో అమెరికా యువ సంచలనం కొకో గాఫ్ ముందంజ వేసింది. గురువారం జరిగిన మహిళల సింగిల్స్ రెండో రౌండ్ పోరులో రెండో సీడ్ గాఫ్ 6-2, 6-4తో వాలెన్‌టోవాపై అలవోక విజయం సాధించింది. ఆద్యంతం ఆధిపత్యం ప్రదర్శించిన గాఫ్..ప్రత్యర్థిని వరుస సెట్లలో చిత్తు చేసింది. మ్యాచ్‌లో రెండు ఏస్‌లు సంధించిన గాఫ్ 13 బ్రేక్‌పాయింట్లలో ఎనిమిదింటిని కాపాడుకుంది. మరోవైపు మిగతా మ్యాచ్‌ల్లో మాడిసన్ కీస్ 6-1, 6-3తో బౌల్టర్‌పై గెలిచారు.







Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.